జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 195 విశాఖపట్నం గురువారం 16 మార్చి 2023 8 పేజీలు వెల : 5.00

## ఎన్నికలకు వెళ్లేది...

# ఫెన్షన్ రూ.3 వేలు చేశాకే..

### ఏపీ విధానాలు ఇతర రాష్ట్రాలు కాపీ

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ నెం 1

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



హైదరాబాద్ :అర్హులందరికీ పెన్షన్ రూ. 3వేలు చేశాకే ఎన్నికలకు వెళ్తామని సీఎం జగన్ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. గతంలో 39 లక్షల మందికి రూ. 1000 మాత్రమే పెన్షన్ అందేదని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.2750 పెన్షన్ ను 64 లక్షల మందికి అందిస్తున్నామని తెలిపారు. వచ్చే జనవరి నుంచి రూ. 3 వేలకు పెంచుతామని జగన్ చెప్పారు. ఏపీ మాదిరిగా పెన్షన్ అందిస్తున్న విధానం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఇక రేషన్ కార్డులు కోటి 46 లక్షలకు పెంచామని జగన్ తెలిపారు. ఏపీ తరహా రేషనింగ్ దేశంలో మరెక్కడ కూడా లేదన్నారు. ఏపీ విధానాలను ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని తెలిపారు . ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో గత మూడేళ్లుగా ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని జగన్ అన్నారు. గతంలో ఎప్పుడు లేనట్లుగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని జగన్ చెప్పారు.

# అదానీ అంశంపై చర్చకు డిమాండ్ ..

### ఉభయ సభలు నేటికి వాయిదా



న్యూఢిల్లీ : పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో వరుసగా మూడో రోజు ఎటువంటి చర్చ లేకుండానే ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి. బుధవారం కూడా ఉదయం 11 గంటలకు పార్లమెంటు సమావేశాలు ప్రారంభంకాగానే ఉభయసభల్లోని ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ అంశంపై విచారణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి సభ్యులు పట్టుబట్టారు. సభ సజావుగా సాగేందుకు సభ్యులు సహకరించాలని లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో ఛైర్మన్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో నేడ కూడా ఉభయసభలు ముందుగా మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. అనంతరం పార్లమెంటు నుండి ప్రతిపక్షాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కార్యాలయానికి ర్యాలీ చేపట్టనున్నట్లు ప్రకటించాయి. భారీ భద్రతాదళాలను మోహరించిన కేంద్రం వారిని ఈడి కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకున్నాయి. దీంతో ప్రతిపక్ష ఎంపిలు తిరిగి పార్లమెంటుకు చేరుకున్నారు. మధ్యాహ్నం సభలు ప్రారంభమైనప్పటికీ గందరగోళంగా మారడంతో లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో ఛైర్మన్ ఉభయ సభలను గురువారానికి వాయిదా వేశారు.

## బొమ్మన్, బెల్లీలను ఘనంగా సత్కరించిన సిఎం స్టాలిన్



చెన్నై : "ది ఎలిఫెంట్ విస్పరర్స్" లో నటించిన బొమ్మన్, బెల్లీ దంపతులను బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఘనంగా సత్కరించారు. వారికి శాలువా కప్పి జ్ఞాపికలు అందించినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లాలోని మదుమలైలో ఏనుగులను తమ సొంత బిడ్డల్లా సాకుతూ ప్రశంసలు అందుకొంటున్న ఆ దంపతులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున నగదు చెక్కులను అందజేశారు. అలాగే తమిళనాడులోని మదుమలై, అన్నామలై ఏనుగు శిబిరాల్లో పనిచేస్తున్న 91మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సాయాన్ని సీఎం స్టాలిన్ ప్రకటించారు. అలాగే, వారందరికీ ఇళ్ల నిర్మాణం కోసం రూ.9.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కోయంబత్తూరు జిల్లాలోని అన్నామలై టైగర్ రిజర్వ్‌లో ఉన్న ఏనుగుల శిబిరాన్ని రూ.5కోట్లతో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కోయంబత్తూరు జిల్లాలోని సవాడివాయల్‌లో అవసరమైన అన్ని సౌకర్యాలతో ఏనుగుల శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తమిళనాడు అటవీశాఖ చేపడుతున్న ఏనుగుల సంరక్షణను ఈ చిత్రం ప్రపంచం దృష్టికి తీసుకువెళ్లిందని స్టాలిన్ అన్నారు. తమిళనాడులోని ముదుమలై రిజర్వ్ ఫారెస్ట్‌లో మావటిగా పనిచేస్తున్న బెల్లీ, బొమ్మన్ దంపతుల వాస్తవ జీవనం ఆధారంగా రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ ఆస్కార్ అవార్డుని గెలుచుకున్న సంగతి తెలిసిందే.

### అసెంబ్లీ నుంచి 12 మంది

# టీడీపీ సభ్యుల సస్పెన్షన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుండి 12 మంది టీడీపీ ఎమ్మెల్యేలను సభ నుండి బుధవారం సస్పెండ్ చేశారు. మరో వైపు వైసీపీ రెబెల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కూడా సస్పెన్షన్ వేటు పడింది. టీడీపీ ఎమ్మెల్యేల్లో పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలను సమావేశాలు పూర్తయ్యేవరకు సస్పెన్షన్ విధించారు. మిగిలిన టీడీపీ ఎమ్మెల్యేలను ఇవాళ ఒక్క రోజే సభ నుండి సస్పెండ్ చేశారు. నిన్న ఏపీ అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించేందుకు గవర్నర్ వచ్చిన సమయంలో సీఎం సమయానికి రాలేదని టీడీపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై అధికారపక్షం శాసనసభలో ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెట్టింది. గవర్నర్‌ను ఐదు నిమిషాల పాటు స్పీకర్ చాంబర్‌లో కూర్చోవాల్సి వచ్చిందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. తన వ్యాఖ్యలను పయ్యావుల కేశవ్ సభలో కూడా సమర్థించుకున్నారు. దీంతో ప్రివిలేజ్ మోషన్‌ను ఏపీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశ పెట్టారు. శాసనసభ నుండి పయ్యావుల కేశవ్‌తో పాటు అతనికి మద్దతుగా సభలో ఆందోళన నిర్వహించిన నిమ్మల రామానాయుడును స్పీకర్ తమ్మినేని సీతారాం సభ నుండి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు గురైన టీడీపీ సభ్యులను సభ నుండి బయటకు వెళ్లాలని స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశించారు. అయితే అదే సమయంలో పయ్యావుల కేశవ్‌పై ప్రివిలేజ్ మోషన్ ను ప్రవేశపెట్టడాన్ని టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియం చుట్టుముట్టి నిరసనకు దిగారు. స్పీకర్ పోడియం చుట్టు టీడీపీ సభ్యుల ఆందోళనల నేపథ్యంలో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. సస్పెన్షన్ కు గురైన ఎమ్మెల్యేలను సభ నుండి బయటకు వెళ్లాలని స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశించారు.సస్పెన్షన్ కు గురైన టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుండి మార్షల్స్ బయటుకు తీసుకెళ్లారు.

## ప్రజలకు న్యాయం చేయకపోతే ఓట్లు అడగను: అరవింద్ కేజ్రీవాల్



ప్రధాని మోడీపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రమైన విమర్శలు చేశారు. దేశానికి చదువుకున్న వ్యక్తి ప్రధాని కావాలని అన్నారు. ఆప్ నేతలు సిసోడియాను జైలుకు పంపిన రోజే విద్య ప్రాధాన్యత తెలిసిన వ్యక్తి దేశానికి ప్రధాని కావాల్సిన అవసరం ఉందని తాను భావించినట్టుగా కేజ్రీవాల్ తెలిపారు. ఈ ఏడాది చివరిలో మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ పర్యటించిన కేజ్రీవాల్ ఒక ర్యాలీలో మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీకి మధ్యప్రదేశ్ ప్రజలు చాలాసార్లు అవకాశాలిచ్చారని, ఆప్ కు ఒకసారి అవకాశం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఢిల్లీ, పంజాబ్‌లలో లాగా ప్రజలకు ఉచిత విద్యుత్, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు న్యాయం చేయని పక్షంలో తాను మళ్లీ జనం ముందుకు రానని స్పష్టం చేశారు. కరోనా టైమ్ లో వైరస్ ను తరిమికొట్టేందుకు ప్లేట్లు వాయించాలని ప్రజలను మోడీ కోరారు. దీనివలన కరోనా పోయిందా అని ప్రశ్నించారు. అందుకే ప్రధాని అయిన వ్యక్తి బాగా చదువుకుని ఉండాలనేది తన అభిప్రాయమని చెప్పారు. దేశ రాజధానిలో విద్య, ఆరోగ్య రంగాలలో వినూత్న మార్పులు చేసిన సిసోడియా, సత్యేంద్ర జైన్ అరెస్టు చేశారని ప్రధానిని విమర్శించారు. విపక్షంలో ఉంటే అవినీతి చేయరాదని, అధికారంలో ఉంటే ఆ పని చేయవచ్చని బీజేపీ సిద్ధాంతంగా ఉందని ఆరోపించారు.

## ఇమ్రాన్‌ఖాన్‌కి తాత్కాలిక ఊరట

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కి తాత్కాలిక ఊరట లభించింది. ఆయన నివాసం ఎదుట గురువారం ఉదయం 10 గంటల వరకు పోలీసులు చేపడుతున్న చర్యలను నిలిపివేయాలని లాహోర్ హైకోర్టు బుధవారం ఆదేశించింది. ఈ మేరకు లాహోర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ తారిఖ్ సలీమ్ షేక్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల చర్యలను సవాలు చేస్తూ పిటిఐ పార్టీ నేత ఫవాద్ చౌదరి లాహోర్ కోర్టును ఆశ్రయించారు. బహుమతులను అమ్ముకున్న కేసులో ఇమ్రాన్ ఖాన్ ను అరెస్ట్ చేసేందుకు అక్కడి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తోంది. లాహోర్ లోని జమాన్ పార్క్ వద్ద ఉన్న ఆయన నివాసానికి భారీగా పోలీసులు చేరుకున్నారు. అయితే పి టి ఐ ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని అరెస్ట్ చేయకుండా పోలీసులకు అడ్డుగా నిలుస్తున్నారు.

# హెచ్3ఎన్2 వైరస్ కలకలం...

### పుదుచ్చేరిలో స్కూల్స్ లాక్ డౌన్




హెచ్3ఎన్2 వైరస్ చాప కింద నీరులా విస్తరిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలతో మహారాష్ట్రలో ఓ మెడికల్ స్టూడెంట్ చనిపోవటంతో.. అన్ని రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. ముఖ్యంగా పుదుచ్చేరి ప్రభుత్వం అన్నింటి కంటే ముందుగా.. తీవ్రంగా స్పందించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉందని.. వ్యాప్తి అధికంగా ఉందని.. కట్టడి చేయటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు అక్కడి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి నమశ్శివాయం ఆదేశాలు జారీ చేశారు. హెచ్3ఎన్2 వైరస్ పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని.. రాష్ట్రంలో క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతుందని.. పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని.. వైరస్ కట్టడిని అరికట్టటానికి అన్ని స్కూల్స్ ను మార్చి 16 నుంచి 26వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. పుదుచ్చేరిలో ఇప్పటికే అధికారికంగా 90 కేసులు నమోదయ్యాయి.. పరీక్షలు చేయించుకోకుండా వైరస్ లక్షణాలతో ఎక్కువ మంది బాధపడుతున్నారని భావిస్తుంది ప్రభుత్వం. ఈ వైరస్ ప్రమాదకరం కాదని చెబుతున్నా.. క్రమంగా దేశంలో పెరుగుతున్న మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 11 మంది చనిపోయారు. ఇక పుదుచ్చేరిలో స్కూల్స్ లాక్ డౌన్ చేయటం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. వైరస్ తీవ్రత అధికంగా ఉందని.. లేకపోతే ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మిగతా ప్రభుత్వాలు సైతం స్పందించాలని.. అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. రాబోయే రోజుల్లో హెచ్3ఎన్2 వైరస్ వ్యాప్తి చెందకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చేసినట్లు.. పుదుచ్చేరి తీసుకున్న నిర్ణయం స్పష్టం చేస్తుంది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# జగన్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం: అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మార్చి 15, ప్రజాపాలన : ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలతో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి, లక్షలాదిమంది పేద విద్యార్థులను ప్రభు త్వ విద్యకు దూరం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ప్రసంగిం చారు. పాఠశాలల విలీన ప్రక్రియతో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమయంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపే తం చేయాల్సిన ప్రభుత్వం వాటిని మూసివేత దిశగా చర్యలు చేపడుతుందన్నారు. దీంతో పేద ప్రజల ఉన్నత చదువులు మధ్యలోనే ఆగిపోతు న్నాయన్నారు. పాఠశాలల విలీనం పేరుతో పాఠశాలలను మూసివేస్తూ ప్రభుత్వ విద్యకు మంగళం పాడుతుంద న్నారు. ప్రభుత్వ ఆలోచనతో నిర్ణయాల వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందన్నారు. సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖకు మంత్రిగా ఉ న్నారన్నారు. వాస్తవాలను కప్పిపుచ్చి వారికి అనుకూలంగా ఉన్న విషయాలను మాత్రమే సభ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 2021 -22 సంవత్స రం విద్యా సంవత్సరంలో ప్రభుత్వపాఠశాలలో 44,29569 మంది విద్యార్థులు ఉంటే ఈ సంవత్సరం 4031239 మాత్రమే ఉన్నారు. సుమా రు 398330 మంది ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటకు వెళ్లారని పేర్కొన్నారు. 2021-22 సంవత్సరానికి ఈ సంవత్సరానికి మధ్య 4 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేటుకు వెళ్లారని వివరించారు. ప్రభుత్వం ఏ స్కూల్ ను అధికారికంగా మూసి వేయ కుండా కూడా నిలిపి వేస్తుందన్నారు. 3627 పాఠశాలలో 250 మీటర్ల లోపు పాఠశాలలను 3,4,5 తరగతులలో వేలాది మంది పిల్లల భవి ష్యత్తును కాల రాశారన్నారు. ఆ తరగతులను మిగతా పాఠశాలలో విలీనం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది 3,4,5 వ తరగతుల విద్యార్థులు ఈ రోజు 2,4,5 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సుదూర ప్రాంతాలకు చిన్నపిల్లలు వెళ్లలేక, వారిని పాఠశాలకు తీసుకువెళ్లే వారు లేక చదువులు మానిపిస్తు న్నారన్నారు. కూలీనాలీ చేసుకునే పేదప్రజలు వారిని దూర ప్రాంతాలకు పంపలేక చదువులు ఆపే స్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలను విలీనం పేరుతో మూసివేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విధానా లతో దూర ప్రాంతాలకు చిన్నపిల్లలు వెళ్లలేక, తల్లిదండ్రులు పిల్లల చదువులను మధ్యలోనే మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను పేదలందరికీ అందిస్తామని గొప్పలు చెబుతూ, విలీనం పేరుతో పాఠశాలలను మూసివేయడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు. ఈ రకంగా మళ్ళీ 8412పాఠశాలలని మూసివేసేందుకు రంగం సిద్ధంచేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యకు స్వస్తి చెప్పేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు. నాడు నేడు పేరుతో రకరకాల కార్యక్రమాలు చేస్తున్నారని చెప్తున్నారు, కానీ ఆచరణలో సాధ్యం కావడం లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలను ఎందుకు మూసివేస్తుందని ప్రశ్నించారు. కనీస మౌలికవసతులు లేకపోవడం దారుణమ న్నారు.

## దక్షిణ మధ్య రైల్వే నుండి 2023, మార్చి 18న

# ప్రారంభం కానున్న మొదటి భారత్ గౌరవ్ రైలు

**ఈ రైలు భారతదేశంలోని ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను మరియు పుణ్యక్షేత్రాలను కలుపుతూ దేశంలో పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పర్యటన ఐ ఆర్ సి టి సి ద్వారా నిర్వహించబడుతుంది మరియు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులు ఎక్కేందుకు ,దిగే సౌకర్యాన్ని అందిస్తుంది**





రైల్వే మంత్రిత్వ శాఖ దేశంలోని విశిష్టమైన ప్రదేశాలను సందర్శించేందుకు మరియు భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే లక్ష్యంతో రైలు ప్రయాణం ద్వారా అనుసంధానించడానికి 'భారత్ గౌరవ్' రైలు అనే పేరుతో ఈ రైలును ప్రవేశపెట్టింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐ ఆర్ సి టి సి ) మొదటి సర్వీస్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకుంది. ఐ ఆర్ సి టి సి యొక్క మొదటి భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ సర్వీస్‌ను 18 మార్చి , 2023న దక్షిణ మధ్య రైల్వే నుండి ప్రారంభం కానుంది . ఈ రైలు పేరును 'పుణ్యక్షేత్ర యాత్ర: పూరీ – కాశీ – అయోధ్య' యాత్ర గా నామకరణం చేసారు . ఈ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొదలై రెండు తెలు గు రాష్ట్రాల లోని ఆయా స్టేషన్ లలో ప్రయాణికుల ఎక్కేందుకు /దిగేందుకు మార్గంలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది. ఇందుకు సంబంధించి, ఈ రైలు యొక్క విశేషాలను అలాగే ప్రాముఖ్యతను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు 15 మార్చి 2023 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే ఏజీ ఎం శ్రీ పి. ఉదయ్ కుమార్ రెడ్డి, సికింద్రా బాద్ డిఆర్ఎం శ్రీ అభయ్ కుమార్ గుప్తా, ఐఆర్‌సిటిసి గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ పి. రాజా కుమార్‌తో పాటు రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ పత్రిక సమావేశాన్ని ఉద్దేశించి అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఐ ఆర్ సి టి సి నిర్వహిస్తున్న "పుణ్యక్షేత్ర యాత్ర: పూరి – కాశి – అయోధ్య" భారత్ గౌరవ్ పర్యటన అనేక చారిత్రక మరియు పుణ్యక్షేత్రాలను ఒకేసారి సందర్శించాలనుకునే రైలు ప్రయాణీకులకు గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఈ యాత్ర మార్చి 18 నుంచి 26 మార్చి 2023 వరకు 8 రాత్రులు మరియు 9 పగలు సాగే ఈ పుణ్యక్షేత్ర యాత్ర పూరీ , కోణార్క్, గయా, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రదేశాలను కవర్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన ప్రయాణికులకు వైవిధ్యమైన, సౌకర్యవంతమైన పర్యాటక అనుభూతిని అందిస్తుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎంపిక చేయబడిన స్టేషన్ల నుండి అనగా సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం మరియు విజయనగరం స్టేషన్ లలో ప్రయాణికులు ఎక్కవచ్చు / దిగవచ్చు. వ్యక్తిగతంగా ప్రయాణించే సందర్భంలో ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలో సరిపడు రైలు, వసతి, ఆహారం మొదలైన ప్రయాణ సంబంధిత విషయాలలో కలిగే అన్ని రకాల ఇబ్బందులను ఈ రైలు నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రైలు అన్నీ రకాల వసతులతో కలిసిన ప్యాకేజీతో సేవలను అందిస్తుంది . కాబట్టి ప్రయాణీకులు ఆ ఏర్పాట్ల గురించి ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పర్యాటక రంగంలో విశేష అనుభవం ఉన్న ఐ ఆర్ సి టి సి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత పర్యటన కార్యక్రమాలను ను రూపొందించింది. ఇది సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సురక్షితమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది.

పర్యటన ముఖ్యాంశాలు:

పర్యటన పేరు పుణ్య క్షేత్ర యాత్ర: పూరి-కాశీ – అయోధ్య

వ్యవధి 8 రాత్రులు/9 పగలు

పర్యటన తేదీ 18.03.2023

పర్యటన/రైలు ప్రయాణ కూర్పుసికింద్రాబాద్ – పూరి – కోణార్క్ – గయ – వారణాసి – అయోధ్య – ప్రయాగ్‌రాజ్– సికింద్రాబాద్.

ప్రయాణికులు ఎక్కే /దిగు స్టేషన్లు సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం విజయనగరం

సీట్ల సంఖ్య 700 (స్లీపర్: 460, 3 ఏసీ: 192, 2 ఏసీ: 48)

కవర్ చేయబడిన గమ్యస్థానాలు మరియు సందర్శన ప్రాంతాలు ::

పూరి: జగన్నాథ దేవాలయం.

కోణార్క్: సూర్య దేవాలయం బీచ్.

గయ: విష్ణు పాద ఆలయం.

వారణాసి: కాశీ విశ్వనాథ ఆలయం కారిడార్, కాశీ విశాలాక్షి మరియు అన్నపూర్ణా దేవి ఆలయం. సాయంత్రం గంగా హారతి

అయోధ్య: సరయు నది వద్ద రామజన్మ భూమి, హనుమాన్‌గర్హి మరియు హారతి.

ప్రయాగ్రాజ్: త్రివేణి సంగమం, హనుమాన్ మందిర్ మరియు శంకర్ విమాన మండపం.

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యొక్క తదుపరి ప్రయాణ యాత్ర ఇదే ప్రయాణ ప్రణాళికతో 18 ఏప్రిల్ 2023 నుండి ప్రారంభమవుతుందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి హెచ్ రాకేష్ పేర్కొన్నారు.

# నగరంలో సినీ హీరో విశ్వక్ సేన్ సందడి



విజయవాడ: నగరంలో సినీ హీరో విశ్వక్ సేన్ సందడి చేశారు. ఆయన దర్శకత్వం వహించిన దాస్ కి ధమ్కీ చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా విజయవాడకి విచ్చేశారు. బందరు రోడ్డు లోని ఒక హొటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ చిత్ర దర్శకుడిగా, నిర్మాతగా, స్టోరీ రైటర్ గా ఎక్స్పీరియన్స్ చాలా బాగుందన్నారు. డ్యూయల్ రోల్లో నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. నా సినిమాకి నేనే కథ రాసుకోవడం ఇందులో నేను నటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బాలకృష్ణ ధమ్కీ ట్రైలర్ లాంచ్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ఈ 17 తేదీన నందమూరి తారకరత్న వస్తాను అనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆస్కార్ అవార్డు అందుకున్న తర్వాత మొట్టమొదటి ప్రమోషన్ కార్యక్రమం నాది అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తారక్ అన్నకు ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనని చెప్పారు. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ప్రేక్షకుల మనసుకు హత్తుకునే విధంలా ఉంటుందని అన్నారు. పాగల్ చిత్రంలో నటించిన నివేద తో ఇది నా రెండవ చిత్రమని హీరోయిన్ పాత్ర గ్లామర్ కే పరిమితం కాకుండా కథతో ముడిపడి ఉంటుందని చెప్పారు. ఉగాది రోజున దాస్ కి ధమ్కీ చిత్రం రిలీజ్ అవుతుందని పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలో ఎన్ని రకాల రుచులు ఉంటాయో సినిమాలో అన్ని షేడ్స్ ఉంటాయని ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశం లో కమెడీయన్ ఆచంట మహేష్ పాల్గొన్నారు

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మిని కలిసిన కమిటీ సభ్యులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ జాతీయ చేనేత ఐక్యవేదిక నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సమస్యలను పరిష్కరించాలని విజయవాడ ఏ పి హెచ్ డి సి (లేపాక్షి) ప్రధాన కార్యాలయం లో లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు రాష్ట్రంలో ఉన్న అన్ని లేపాక్షి షోరూమ్ నందు చేనేత కార్మికులు తయారుచేసిన నేత వస్త్రాలను లేపాక్షి షోరూంలో అమ్మే విధంగా ఏర్పాటు చేయవలెనని కోరుచున్నారు తద్వారా చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బాల వెంకటరమణ రాష్ట్ర ఉప కార్యదర్శి ఉద్దంటి సురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిచ్చుక సోమరాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కర్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వానపల్లి సీతా దేవి. తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా యువ నేత దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ. తూర్పు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇన్ ఛార్జ్, యువనేత దేవినేని అవినాష్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం విజయవాడ నగర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవినేని అభిమానులు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ వైస్సార్సీపీ కార్యాలయానికి వందలాది గా తరలి వచ్చిన అభిమానులు సందడి చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడానికి 15వ డివిజన్ కి విచ్చేసిన అవినాష్ కు స్థానిక నాయకులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికి 36 కేజీ ల కేక్ ను కట్ చేపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 4వ డివిజన్ ఇన్ ఛార్జ్ గల్లా పద్మావతి క్రేన్ తో భారీ గజమాల వేసి కేక్ కట్ చేపించి అవినాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 10,11 డివిజన్ నాయకులు పార్టీ జెండా ఎగురేసి తమ అభిమాన నాయకుడి చేత కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. 5వ డివిజన్ క్రీస్తురాజపురం నందు అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా నగర వ్యాప్తంగాఅభిమానులు పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి అవినాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన మీద ఇంత అభిమానం చుపిస్తున్న అభిమానుల ప్రేమను ఎన్నటికీ మర్చిపోలేను అని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అవినాష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ లో నీటీ పారుదల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సభ

**ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డా"యన్. తులసీ రెడ్డి రాక**



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 17 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు గుంటూరులోని రామన్న పేట ఒకటవ లైన్ లో గల జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయ హాలులో ఆంధ్రప్రదేశ్ లో నీటీ పారుదల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డా"యన్. తులసీ రెడ్డిప్రసంగిస్తారు. నీటీ పారుదల రంగంలో ఆంధ్రప్రదేశ్ అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటుంది. మేధావులు,ప్రజాసంఘాలు,అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి,శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు లు పాల్గొని ప్రసంగిస్తారు.

## నులిపురుగుల మందుల పంపిణీ

చిత్తూరు జిల్లా : ప్రజాపాలన ప్రతినిధి: నగరి మండలంలోని బుగ్గ అగ్రహారం, సత్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమాన్ని డీఐఓ డాక్టర్ రవిరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుగ్గ అగ్రహారంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను అందించాలన్నారు. ఈనెల 18వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు

## భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన నగర పోలీస్ కమిషనర్



ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తిరువూరు పర్యటనను పురస్కరించుకొని తిరువూరు పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయు భద్రత ఏర్పాట్లను బుధవారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ నేపద్యంలో నగర పోలీస్ కమీషనర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో బాగంగా తిరువూరు గ్రామంలోని సభా ప్రాంగణాన్ని, హేలిపాడ్ ప్రదేశాన్ని, ప్రయాణించు రహదారులను మరియు ముఖ్య జంక్షన్ లను పరిశీలించి ఆయా ప్రదేశాలలో ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి, బందోబస్తు ఏర్పాట్లలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం మరియు తిరువూరు పరిసర ప్రాంతాలలో పటిష్ట బందోబస్త్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డి.సి.పి. డి.మేరీ ప్రశాంతి , తిరువూరు ఏ.సి.పి. రమేష్ , స్థానిక ఎం.ఎల్.ఏ. రక్షణనిది , ఇన్స్పెక్టర్లు, మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 25ఏళ్ల కలలను సాకారం చేసిన సీఎం జగన్: మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హుమాయున్ కబీర్



చీరాల, మార్చి 15, ప్రజాపాలన : 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల 25 సంవత్సరాల కలలను, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని, మున్సిపల్ కో-అప్షన్ సభ్యులు షేక్ హ్యూమయున్ కబీర్ అన్నారు. 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులను, మినిమం టైం స్కేలు పద్ధతిలో నియామకం చేయటానికి, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు ప్రభుత్వం అనుమతిస్తూ, జీవో నెంబర్ 27న ద్వారా, స్పెషల్ కేసు కింద జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా 4534 మంది 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులను, మినిమం టైం స్కేల్ పద్ధతిలో నియా మకం చేయమని సీఎం ఆదేశించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. అభ్యర్థులందరికీ నియామకపుపత్రాలు వస్తాయన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇచ్చినమాట ప్రకారం 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చి, 4534 కుటుంబాలలో వెలుగు నింపిన, ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి 1998క్వాలిఫైడ్ అభ్యర్థుల తరఫున, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. చీరాలలోని గడియార స్తంభం సెంటర్ నందలి, దివంగతముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, డిఎస్సీ 98 ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు, పూలమాలలు వేసి, ఘనంగా నివా ళులు అర్పించిన తరువాత, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, డిఎస్సీ98 ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, మాట ఇచ్చి ఆ ఫైలు మీద సంతకం చేసి, డిఎస్సి 98 క్వాలిఫై డ్ ఉపాధ్యాయుల జీవితాలలో, వెలుగు నింపి ఉద్యోగ అవకాశం కల్పించిన జగన్మోహన్ రెడ్డికి, జీవితాంతం రుణపడి ఉంటామని, రాబోయే రోజుల్లో కూడా జీవితాంతం, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి కొనసాగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్, డిఎస్సీ 98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయ సంఘప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిష్టామహెూత్సవ వేడుకలలో వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ ప్రత్యేక పూజలు



చీరాల, మార్చి 15, ప్రజాపాలన : చీరాల మండలం దేవినూతల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణాంజనేయ విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతి ష్టా మహెూత్సవ కార్యక్రమంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలు త కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్‌కు, స్థానిక వైసిపినాయకులు, ఆలయకమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి మర్యాదపూర్వకంగా సన్మానించారు. వీరితో పాటు వేదాద్రి, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, బుర్ల సాంబశివరావు, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం: హాజరైన జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర





ముమ్మిడివరం మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి :జాయింట్ కలెక్టర్ హెచ్ ఎం ధ్యాన్ చంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవాన్ని బుధవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించారు. వినియోగదారులు తమ హక్కులతోపాటు బాధ్యతలను సజావుగా నిర్వర్తిస్తే సమస్యలు అనేవి వాటికి అవే పరిష్కారం అవుతాయని జాయింట్ కలెక్టర్ హెచ్ ఎం ధ్యాన్ చంద్ర తెలిపారు. మార్చి 15 ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం పురష్కరించుకొని కొత్తపేట కన్సుమర్స్ ఆర్గనైజేషన్, కోనసీమ కన్సుమర్స్ ఆర్గనైజేషన్, ఫెడరేషన్లు, జిల్లా సివిల్ సప్లయ్ సహకారంతో మంగళవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వినియోగ దారులకు హక్కులతోపాటు బాధ్యతలు ఉంటాయన్నారు. వీటిని అమలుపరిచే బాధ్యత ఉందన్నారు. 30 సంవత్సరాల క్రితం గ్రామం, ప్రాంతాలలో కేవలం నామమాత్రపు షాపులే ఉండేవన్నారు. నేటి ఆధునిక కాలంలో ప్రతిచోట సూపర్ మార్కెట్లు, చిన్న చిన్న షాపులు వస్తున్నాయన్నారు. మనకు కావలసిన వస్తువులు కొనుగోలు చేసే అవకాశం దొరుకుతుందన్నారు. ప్రతి వినియోగదారుడు తమకు కావలసిన వస్తువుల విషయంలో ధర, నాణ్యత, పరిమాణంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు తమకు నచ్చిన వస్తువుల యెడల ఆసక్తి లేకపోతే అలాంటి వస్తువులు మార్కెట్లలో ఉండవన్నారు. ఏమైనా చట్ట విరుద్ధంగా ఉంటే మన హక్కులను ఎలా సాధించుకోవాలి ఏ ఏ సంస్థలకు సంప్రదిస్తే సమస్యలు పరిష్కారమవుతాయనే ఇలాంటి అంశాలు ప్రతి వినియోగదారుడు వద్ద ఉండాలన్నారు. వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు వినియోగదారుల సంక్షేమ సంఘాల సేవలు వినియోగించుకోవాలన్నారు. మంచి ఆలోచనతో కోనసీమ కన్సుమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ వినియోగదారుల పట్ల చేస్తున్న సేవలను జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. బాధ్యత అనేది ఇంటి నుండే ప్రారంభం అవుతుందని విద్యుత్ బల్బు, ఫ్యాన్ స్విచ్చాప్ చేయడం, నీటిని వినియోగించే కుళాయి నాబ్ కట్టడం లాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ఆధునిక జీవితంలో తల్లిదండ్రులు విద్యకే ప్రాధాన్యత ఇస్తున్నారని మార్కెట్ లోని వస్తువుల కొనుగోలు విషయాలలో అవగాహన కల్పించడం లేదన్నారు. ఆన్లైన్ మార్కెట్ల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ఫెడరేషన్ కోరిన విధంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కన్సుమర్ కమిషన్ తోపాటు ఎంప్లాయ్మెంట్ ప్రవిడెంట్ ఫండ్ కార్యాలయం వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి ఈ ప్రాంతంలో ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తామని జేసీ ధ్యాన్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కోనసీమ కన్సుమర్స్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ల అధ్యక్షుడు అరిగెల బలరామమూర్తి, జనరల్ సెక్రటరీ ఎస్ ఆదిత్యకిరణ్, జన విజ్ఞాన సమితి అధ్యక్షుడు ఐ ఆర్ సుబ్రహ్మణ్యం, తదితరులు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు చేపడుతున్న చర్యలపై సభా దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా జిల్లాకు చెందిన లీగల్ మెట్రాలజి, ఫుడ్ సేఫ్టీ, సివిల్ సప్లయ్ అధికారులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు పొందడం, నాణ్యత పరిణామాలపై సందేహాలు ఉంటే ప్రశ్నించడం వంటివి ప్రతి ఒక్కరు చేయాలన్నారు. ఈ సందర్భంగా జేసీ ఎయిమ్స్ కళాశాల ఆవరణలో తూనికలు, కొలతలు శాఖతో పాటు డ్రగ్స్ ఇన్స్పెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఎం సప్లయ్ కె తులసి, డిఎస్ ఓ పాపారావు, వినియోగదారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతినే రాజదాని దానికి బిజెపి కట్టుబడి ఉంది: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



గుడివాడ : రాష్ట్ర రాజదాని అమరావతి కబాట్టే ఈ ప్రాంతా అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని రాజదాని విషయంలో మా నిర్ణం ఒక్కటే అమరావతినే రాజదాని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. బుధవారం స్థానిక పాటిమిద గల బిజెపి కార్యలయంలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ బలోపేతంపై బిజెపి జిల్లా కమటి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పార్టీ బలోపేతంపై పార్టీ కార్యకర్తలకు బూత్ కమిటిల ఏర్పాటు తదితర అంశాలపై చర్చిచారు. అనతరం అయన విలేకర్లుతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపైనే ప్రదాని నరేంద్రమోడి దృష్టి పెట్టాడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక నిధులు 3లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జనసేనతో కలసి ముందుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. తమ పార్టీ సిద్దతం కుటుంబా పాలనకు వేతిరేకమన్నారు. అమరావతి రాజదాని కబ్బటే ఈ ప్రాంతా అభివృద్ధి కోసం 25 ప్రాజెక్టులు నిర్మణం చెప్పాట్టమన్నారు. 14,15వ అర్థిక సంఘం నిధులు 10వేల కోట్లు, విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్ఆర్‌జిఎస్ నిధులతో 30వేల కుట్టుంబాలకు అసరా అయిందన్నారు. 40లక్షల ఇల్లు ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకుంరిందన్నారు. జగన్ ప్రభుత్వానికి 4సం॥లు రాజదాని విషయంలో ప్రజలను మోసం చేస్తునరన్నారు. రానున్న రోజులు ప్రజా వేతిరిక ప్రభుత్వనికి బుద్ధి వచ్చేల ఇంటింటికి శక్తి కేంద్రల ద్వారా ప్రచారం నిర్వహించి ప్రతి గ్రామంలో సభలు నిర్వహిస్తామన్నారు. ఎంఎల్‌సీ ఎన్నికల్లో ప్రజాస్వాయ్యం సిగ్గపడేల వైసీపీ దొంగ ఓట్లు చేర్చిందన్నారు. త్వరలోనే బిజెపి ఒక శక్తిగా ఎదిగి ప్రజల పక్షణ పోరాటాం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, పట్టణాధ్యక్షుడు అంగడాల సతీష్, జిల్లా నాయకులు వల్లపర్ల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిశీలన



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా బుధవారం పలువురు అధికారులు పరిశీలించడం జరిగింది. ఆగిరిపల్లి మండల తహసిల్దార్ ఉదయ భాస్కర్, ఎస్సై నంబూరి చంటిబాబు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు చెలరేక కొండ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లుగా వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షల నిర్వహణ కోసం బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ చంటిబాబు వివరించారు. విద్యార్థులకు తాగునీటి వసతి, మరుగుదొడ్లు, అత్యవసర మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలను తహసిల్దార్ ఉదయభాస్కర్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

## నిట్ ఎంట్రెన్స్ లో పరీక్షలలో 475 ర్యాంక్ జంగేటి ధరణి



గోకవరం ప్రజా పాలన మార్చ్ 15: తూర్పుగోదావరి జిల్ల మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన జంగేటి భద్రరావు సుబ్బలక్ష్మిల కుమార్తె 475 ర్యాంకు సాధించిన ధరణి జనరల్ సర్జన్ గా ప్రజలకు సేవ చేయాలనేదే నా లక్ష్యం అని డాక్టర్ ర్యాంకు జంగేటి ధరణి తెలిపారు. నిన్న విడు దల అయిన నిట్ ( నేషనల్ ఎంట్రన్స్ కం ఎలిజిబిలిటీ టెస్ట్ ) పరీక్షల్లో 800 మార్కులకు 645 మార్కులతో 475 ర్యాంక్ సాధించిన జంగేటి ధరణి మాట్లాడారు నేను ఈ స్థాయికి రావడానికి నా తల్లిదండ్రులు ప్రోత్సాహమేతో కష్టపడి చదివి ఈ స్థాయికి ఒక జనరల్ సర్జన్ గా సేవ చేయాలనదే నా లక్ష్యంగా పనిచేస్తూను నా కుటుంబ సభ్యులకు మంచి పేరు తేవాలన్నదే నా లక్ష్యం అని డాక్టర్ ర్యాంకు సాధించిన జంగేటి ధరణి అన్నారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఎం బి బి ఎస్ పూర్తి చేసిన ఇప్పుడు నిట్ పరీక్షలకు ఇంటి దగ్గరే ఉండి చదివాను డాక్టర్ ర్యాంకు ధరణి తెలిపారు .నా.తల్లి తడ్రులు సుబ్బులక్ష్మి భద్ర రావు లు మాట్లాడుతూ ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో ఉన్న మేము గోకవరం ఏపీఎస్ ఆర్టీసీలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్నానని ఈరోజు మా కుమార్తి ధరణి ఈ స్థాయికి ఎదగడానికి చదువు పట్ల ఒక నిబద్ధతతో కష్టపడి చదివి ఈ స్థానంలో నిలబడిందని తల్లిదండ్రులుగా చాలా గర్వపడుతున్నామని తెలిపారు


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 16, మార్చి 2023

### ప్రకృతి వనరులు- సామ్రాజ్యవాదం

అత్యంత సంపన్న దేశాలన్నీ చాలా రకాల ముడి సరుకుల కోసం, ఖనిజాల కోసం, వ్యవసాయ ఉత్పత్తుల కోసం తక్కిన ప్రపంచం మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఆ సరుకులను తక్కువ ధరలకు నిరంతరాయంగా అవి పొందగలగాలి. ఇదే వలసపాలన కాలంలోనైతే అవి ఈ సరుకులను ఏ ధరా చెల్లించకుండానే, కొల్లగొట్టుకుపోగలిగాయి. ఇప్పుడు ఆ వలస విధానం లేదు. కాని సంపన్న దేశాలకు మాత్రం ఆ సరుకుల అవసరం మెండుగా ఉంది. అందుచేత సామ్రాజ్యవాదం తనకు ముడిసరుకులను, ఖనిజాలను అందించే మూడో ప్రపంచ దేశాలలో తనకు అనుకూలంగా వ్యవహరించే ప్రభుత్వాలను నెలకొల్పసాగింది. ప్రపంచంలో ఆ యా దేశాలు అభివృద్ధి చెందిన స్థాయికి, వాటి స్వాధీనంలో ఉన్న ప్రకృతి వనరులకి మధ్య పొంతన లేదు. అత్యంత అభివృద్ధి చెందిన జి–7 దేశాలనే తీసుకోండి. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్, కెనడా–ప్రపంచంలోని జనాభాలో కేవలం 10 శాతం మాత్రమే ఈ ఏడు దేశాలలో ఉన్నారు. కాని 2020 నాటికి ప్రపంచంలోని నికర సంపదలో 50 శాతం ఈ దేశాలలోనే ఉంది. ప్రపంచ స్థూల ఉత్పత్తిలో ఐదింట రెండు వంతులు ఈ దేశాలలోనే ఉంది. ఈ దేశాల ఆర్థిక శక్తి చూస్తే తిరుగులేనిదే. కాని ప్రకృతి వనరుల రీత్యా చూస్తే ఈ దేశాలు చాలా తక్కువ మొత్తం మాత్రమే కలిగివున్నాయి. ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమైన ప్రకృతి వనరు ముడి చమురు, సహజవాయువు. ప్రపంచంలో ఉన్న మొత్తం ముడి చమురు, నిల్వల గురించిన అంచనాలు రకరకాలుగా వున్నాయి. కాని నిర్ధారణ అయిన మేరకు ఈ నిల్వలలో జి–7 దేశాల వద్ద 13 శాతం మాత్రమే ఉన్నాయి. అందులో అత్యధికంగా కెనడా దగ్గర 10 శాతం ఉన్నాయి.ఇది అమెరికాకు చెందిన ఇంధన సమాచార నిర్వహణ సంస్థ (ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్) వద్ద ఉన్న సమాచారం. ఇందులో అమెరికా అధీనంలో ఉన్న రాతి చమురు నిల్వలు లెక్కలోకి తీసుకోలేదు. ఆ మాటకొస్తే ఇంకా చాలా దేశాల్లో కూడా ఈ రాతి చమురు నిల్వలను పరిగణనలోకి తీసుకోలేదు. అందుచేత ఆ విషయాన్ని పక్కన పెడితే, ప్రపంచంలో ఉన్న చమురు, నిల్వలలో అత్యధిక భాగం అత్యంత అభివృద్ధి చెందిన దేశాలకు వెలుపలే ఉన్నాయి.ఇక సహజవాయువు నిల్వల గురించి చూద్దాం. ప్రపంచం మొత్తం మీద 188 లక్షల కోట్ల ఘన మీటర్ల పరిమాణంలో సహజవాయువు నిల్వలు ఉన్నాయి. అందులో జి–7 దేశాల వద్ద కేవలం 8 శాతం మాత్రమే ఉంది. అయితే ఈ దేశాలు చమురు మీద, సహజవాయువు మీద అత్యధికంగా ఆధారపడి వున్నాయి. ఇటీవల ఈ దేశాలలో కొన్ని వేరే ఇంధనాల మీద ఎక్కువగా దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. ఉదాహరణకి: ఫ్రాన్స్ అణు ఇంధనం మీద ఎక్కువ కేంద్రీకరించింది. పర్యావరణానికి ఎదురౌతున్న సమస్యల దృష్ట్యా కూడా ఈ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు దృష్టి పెంచుతున్నాయి. అయినప్పటికీ, ఈ జి–7 దేశాలు ఇప్పటికీ చమురు, సహజ వాయువుల మీద గణనీయంగా ఆధారపడివున్నాయి. ఆ దేశాల భౌగోళిక పరిధుల్లో మాత్రం ఈ ఇంధనాలు చాలా పరిమితంగా లభ్యం అవుతున్నాయి.ఇక వ్యవసాయ ఉత్పత్తుల విషయానికి వస్తే ఈ సంపన్న దేశాల ఉత్పత్తి సామర్ధ్యం చాలా పరిమితం. ఆ దేశాల్లోని భౌగోళిక పరిస్థితుల కారణంగా ఈ పరిమితులు ఏర్పడ్డాయి. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవానికి, తద్వారా పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావానికి బాటలు వేసినది జౌళి పరిశ్రమ. కాని అందుకు కావలసిన పత్తి మాత్రం బ్రిటన్‌లో ఎక్కడా పండదు. మొత్తం కావలసిన పత్తినంతటినీ దిగుమతి చేసుకోవలసిందే. అదే మాదిరిగా సంపన్న పారిశ్రామిక దేశాలన్నీ శీతల ప్రదేశంలోనే ప్రధానంగా ఉన్నందువలన, ఆ దేశాల్లో చాలా రకాల పంటలు పండే అవకాశం లేదు. ఒకవేళ పండినా కావలసినంత పరిమాణంలో పండవు. ఏడాది పొడవునా పండవు. అదే సమశీతోష్ణ, ఉష్ణ దేశాలలోనైతే ఈ పంటలన్నీ ఏడాది పొడవునా, కావలసినంత పరిమాణంలో పండుతాయి. ఆ దేశాలు ఈ పంటలను సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు సరఫరా చేస్తుంటాయి. పానీయాలు, ఆహార ధాన్యాలు, పత్తి తదితర పీచు పదార్ధాలు–ఏవి కావాలన్నా సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ఈ ఉష్ణ, సమశీతోష్ణ ప్రాంతాలలోని దేశాల మీద ఆధారపడవలసినదే. ఇటీవల కాలంలో ఈ సంపన్న దేశాలు ఆహారధాన్యాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించి మిగులు పంటను ఉత్పత్తి చేయగలుగుతున్నాయి. అదే మిగులును అడ్డం పెట్టుకుని మూడో ప్రపంచ దేశాల మీద ఒత్తిడులు తీసుకువచ్చి, ఆ దేశాలలో ఆహార పంటలు పండించడం మానివేసి, తమకు (సంపన్న దేశాలకు) కావలసిన ఇతర పంటలను పండించి సరఫరా చేయాలని బలవంతం చేస్తున్నాయి. మొత్తంగా చూసినప్పుడు అత్యంత సంపన్న దేశాలన్నీ చాలా రకాల ముడి సరుకుల కోసం, ఖనిజాల కోసం, వ్యవసాయ ఉత్పత్తుల కోసం తక్కిన ప్రపంచం మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఆ సరుకులను తక్కువ ధరలకు నిరంతరాయంగా అవి పొందగలగాలి. ఇదే వలసపాలన కాలంలోనైతే అవి ఈ సరుకులను ఏ ధరా చెల్లించకుండానే, కొల్లగొట్టుకుపోగలిగాయి. ఇప్పుడు ఆ వలస విధానం లేదు. కాని సంపన్న దేశాలకు మాత్రం ఆ సరుకుల అవసరం మెండుగా ఉంది. అందుచేత సామ్రాజ్యవాదం తనకు ముడిసరుకులను, ఖనిజాలను అందించే మూడో ప్రపంచ దేశాలలో తనకు అనుకూలంగా వ్యవహరించే ప్రభుత్వాలను నెలకొల్పసాగింది. ముఖ్యంగా చమురు ఉత్పత్తి దేశాలలో ఇది ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇక నయా ఉదారవాద విధానాలను అడ్డం పెట్టుకుని మూడో ప్రపంచ దేశాలను రుణ ఉచ్చులోకి లాగి ఆ తర్వాత తమకు అనుకూలంగా ఆ దేశాలు వ్యవహరించే విధంగా వాటిపై వివిధ షరతులను విధించడం సర్వసాధారణం అయిపోయింది. దాని వలన ఆ మూడో ప్రపంచ దేశాలు తమ తమ దేశాల స్వంత ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోలేని స్థితిలో పడిపోయాయి. వాణిజ్యంలో సంపన్న దేశాలపై ఆధారపడవలసిన పరిస్థితికి నెట్టబడ్డాయి. ఈ నయా ఉదారవాద పెత్తనాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేని ప్రభుత్వాలను రకరకాల కుట్రల ద్వారా తొలగించడం కూడా సామ్రాజ్యవాద వ్యూహంలో భాగమే. తన గూఢచారి విభాగం సిఐఎ ద్వారా కుట్రలు పన్ని, తనకు లొంగి వుండని ప్రభుత్వాలను కూలదోయడం, రకరకాల ఆంక్షలను విధించడం ద్వారా ఆ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడం వంటి వివిధ రకాల చర్యలకు సామ్రాజ్యవాదం పూనుకుంది. అయితే ఇటీవల కాలంలో సామ్రాజ్యవాద పెత్తనాన్ని ప్రతిఘటిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అమెరికా ఆంక్షలకు గురవుతున్న దేశాల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వుండడమే ఈ ప్రతిఘటన పెరుగుతోందనడానికి నిదర్శనం. సామ్రాజ్యవాదం ఆయువు పట్టు ఇక్కడే ఉంది. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధించడం అనేది ఎక్కువ ప్రభావం కలిగించగలుగుతుంది. అది సామ్రాజ్యవాదానికి ఉపయోగపడుతుంది. అదే ఆంక్షలకు గురవుతున్న దేశాల సంఖ్య రానురాను పెరుగుతూంటే అది సామ్రాజ్యవాద ఆధిపత్యానికే ముప్పుగా మారుతుంది. ఆంక్షలకు గురవుతున్న దేశాలు తమకు ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులను తట్టుకోడానికి ఒకదానికి ఒకటి తోడుగా నిలవడం జరుగుతుంది. అప్పుడు ఆంక్షలకు గురి కాకున్నప్పటికీ, తక్కిన మూడో ప్రపంచ దేశాలలో కొన్ని తమ తమ ఆర్థిక అవసరాల రీత్యా ఈ దేశాలతో చేతులు కలపడానికి తయారౌతాయి.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

భారతదేశం ఈనాడు ఆర్థిక సంక్షోభంలో వుంది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థ కుబేరుల మీద, కార్పోరేట్లమీద, బ్యాంక్ దోపిడీదారుల మీద ఆధారపడి వుండటమే. ఈ కార్పోరేట్ శక్తులు ఎక్కువగా భారతదేశాన్ని లూటీ చేసినవారే. ప్రపంచవ్యాప్తంగా 140 మంది రాజకీయవేత్తలు, అనేక బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనం వివరాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. రోజుకు ఒక్క రూపాయి కాగితం చూడలేని 300 కోట్ల మంది జనం ప్రపంచంలో వుంటే లక్షలాది కోట్ల రూపాయల వ్యక్తులు, సంస్థలు సంపాదంచి దాచుకోవడం ఎంత దారుణమైన విషయమో మన రాబోయే తరాలకు తెలియజెప్పాలి. నల్లధనం దాచుకునే ప్రాంతాలను ఒకసారి పరిశీలించగా దక్షిణ అమెరికాలో ఉరుగ్వే, ఉత్తర అమెరికాలో అమెరికా, డెలావెర్, బెర్ముడా, పశ్చిమాసియాలో బహ్రైన్, ఇజ్రాయెల్, లెబనాన్, ఆఫ్రికాలో జిబౌటీ, ఘనా, మారిషస్, సీషెల్స్, టాంగీర్, ఆసియాలో జపాన్, ఫిలిప్పీన్, సింగపూర్, థాయ్‌లాండ్, హాంకాంగ్, లబువాన్, మలేషియా, మాకావు, పలావు, ఓషియానాలో మార్షల్, ఐలాండ్స్, మైక్రోనేసియా, నౌరు, న్యూజిలాండ్, సిమూ, సయోవా, వనాటు, కుక్‌ఐలాండ్స్, గువామ్, మరియానన్, టహిటి, యూరప్‌లో ఆండోరా, సైప్రస్, లైచ్‌టెన్‌స్టెన్, లక్సెంబర్గ్, మాల్టా, స్విట్జర్లాండ్, జబ్లిన్, లండన్, గువెర్న్‌షీ, హెలిగోలాండ్, ఇస్లెఆఫ్‌మెన్, జెర్సీ, మధ్య అమెరికా, కరేబియన్ దీవులలో బహమాస్, బార్బడోస్, బెల్జీ, కోస్టారికా, డొమినికా, గ్రెనడా, పనామా, సెయింట్‌కిట్స్ అండ్‌నేవీస్, సెయింట్ లూయి, సెయింట్ విన్సెంట్ అండ్ ది గ్రెనాడినెస్, ఆంగ్విల్లా, అరుబా, బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్, కేమెన్ ఐలాండ్స్, మోంట్ సెర్రాట్, నెదర్లాండ్ అంటిల్లెస్, పోర్టారికో, టర్క్స్ అండ్ కైకోస్. ఈ వివరాలు చూస్తే నల్లధనం అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రవహిస్తుందో మనకి అర్థం అవుతుంది. నల్లధనాన్ని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయెూ మనకి అర్థం అవుతుంది. ఇప్పుడు అదానీ గ్రూపులో ఎస్‌బిఐ, ఎల్‌ఐసీలతో బలవంతంగా పెట్టుబడులు పెట్టించి ప్రజల పొదుపు సొమ్మును ప్రమాదంలో పడేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. ఇలా పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు ప్రభుత్వరంగ సంస్థలను ఎవరు ఆదేశించారని ప్రశ్నించారు. "మిత్రకాల్–2' మీ సొమ్ము అదానీ పరం' సిరిసీలో భాగంగా రెండో వీడియోను బుధవారం రాహుల్ గాంధీ విడుదల చేశారు. 'అత్యంత రిస్క్ కంపెనీల జాబితాలో వున్న అదానీ గ్రూపులో ఎల్‌ఐసీ ఎందుకు పెట్టుబడులు పెడుతోంది. ఈ విషయం తేలితే కానీ దేశానికి ఎంత నష్టం కలిగిందో వెల్లడికాదు. మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును పిల్లలు, కుటుంబ భవిష్యత్తు కోసం దాచుకుంటున్నారు. కానీ ఈ సొమ్మును ఎవరు అదానీ సంస్థల్లో పెట్టి రిస్క్ చేస్తున్నారు? ఎందుకు ఆ సంస్థను ఈ సొమ్ముతో రక్షించాలని చూస్తున్నారు? ఆ సంస్థ మంచిదైతే ప్రైవేటు కంపెనీలు అందులో ఎందుకు పెట్టుబడులు పెట్టడం లేదు? ఎల్‌ఐసీలో ప్రజల సొమ్ముకు ధోకా లేదని ప్రధాని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఈ ఏడాది జనవరి 24 నుంచి ఎల్‌ఐసీ నష్టపోయిన సొమ్ముపై ప్రధాని వాస్తవాలను వెల్లడించగలిగారా? అదానీ గ్రూపు చాలా కాలంగా మనీ లాండరింగ్, ఫోర్జరీ, సూట్‌కేస్ కంపెనీల ఆరోపణలను ఎదుర్కొంటోంది' అని రాహుల్ ప్రశ్నించారు. ఇకపోతే అదానీ గ్రూప్ తన షేర్ల ధరల్లో అవకతవకలకు పాల్పడినట్లుగా వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు నిర్వహించి నిజానిజాల సంగతేంటో తేల్చాలని సుప్రీం కోర్టు గురువారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్‌బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)ను ఆదేశించింది. సెబీ నిబంధనల్లో ఉల్లంఘనలు జరిగాయెూ లేదో పరిశీలించాలని కోరింది. నివేదిక సమర్పణకు సెబీకి రెండు నెలల సమయాన్నిచ్చింది. మరోపక్క దేశీయ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన సిఫారసులు కోరుతూ సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మనోహర్ అభయ్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యులు నిపుణుల కమిటీని కూడా సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. దీనికి సెబీ చైర్‌పర్సన్ సహా కేంద్రప్రభుత్వం సహకరించాలని సూచించింది. కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు రెండు నెలలు గడువిచ్చింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిన్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్ నరసింహా, జస్టిన్ జె.బి.పార్ధీవాలతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. పెట్టుబడిదారుల్లో చైతన్యాన్ని పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపైనా కమిటీ సూచనలు చేయనుందని తెలిసింది. అదానీ గ్రూప్ లేదా ఇతర సంస్థల విషయంలో సెక్యూరిటీ మార్కెట్‌తో సంబంధం గల చట్టాల ఉల్లంఘున జరిగిందన్న ఆరోపణలను నిగ్గుతేల్చడంలో నియంత్రణ సంస్థ విఫలమైందా? లేదా? అన్న విషయాన్ని ఈ కమిటీ తేల్చనుంది. అందుకే అదానీ లాంటి వాళ్లు దోచుకోబట్టే దళిత బహుజన మైనార్టీలకు లోను అందడం లేదు. పేద ప్రజలు లోను కోసం వెళ్లితే బ్యాంకులు సహకరించక ప్రైవేటు వడ్డీదారుల దగ్గర అప్పులు తీసుకొని వడ్డీల ఊబిలో కూరుకుపోతున్నారు. యస్.సి., యస్.టి., బి.సి.లకు లోన్లు ఇవ్వకపోవడానికి కారణం ఈ బ్యాంకు దోపిడిదారులే. పేదప్రజలు బ్యాంకుల్లో తమకి లోను ఎందుకు రాదో తెలియక అయోమాయంలో ఉన్నారు.భారతదేశంలో మరో పక్క దేశ సంపద పెరుగుతున్నట్లు పెద్ద ఎత్తున్న ప్రచారం జరగుతుంది. పెరుగుతున్నది ఎవరి సంపద అంటే ఇన్ఫోసిస్, టి.సి.ఎస్., రిలయన్స్, హెచ్.డి.ఎఫ్.సి., ఐ.సి.ఐ.సి.ఐ., ఎల్ అండ్ టి., టాటా, సీరం ఇన్స్టిట్యూట్, బయో కార్డ్, మారుతి, బజాజ్, హీరో, టీ.వి.ఎస్. ఇలా కార్పోరేట్‌ల సంపద పెరగుతుంది. కానీ మధ్యతరగతి వాళ్లు, పేదవాళ్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ముఖ్యంగా ఒక విధవరాలు తన బిడ్డను చదివించుకోవడానికి క్వారీలో వేళ్లు తెగిపోయేలా పని చేస్తుంది. వ్యభిచార కేంద్రాల్లో స్త్రీల జీవన గాథలు వింటే వారు చనిపోయిన తర్వాత శవాలను విసిరివేస్తున్నారు. భారతదేశంలో ఒక పక్క సంపద పెరుగుతుంది. మరోపక్క అభాగ్యుల అర్తనాదాలు వినిపిస్తున్నాయి. భారతదేశంలోని సమాజ వనరులన్నీ కంపెనీలోకి ధారాదత్తం అవుతున్నాయి. నిజానికి ఈ రోజున భారతదేశ నైతిక ఆర్థిక పతనం ప్రపంచం మొత్తానికి తెలిసింది. భారతదేశ షేర్ మార్కెట్లో మొత్తం రిటైల్ ఇన్వెస్టర్స్ సంఖ్య ఎనిమిది కోట్ల పైగానే ఉంది. ఈ మొత్తం ఎనిమిది కోట్ల రిటైల్ ఇన్వెస్టర్లలో షేర్లు పెట్టినవారి సంఖ్య కూడా ఉంది. బి.జె.పి. పరిపాలించిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆదానీ, అంబానీ ఆకాశమంత ఎలా ఎదిగారు అని మనం పరిశీలిస్తే బి.జె.పి. అండతోనే వీరు ఎదిగారని మనకు అర్థం అవుతుంది. మరోపక్క పేద ప్రజలకు ఒక్క ఐదు సెంట్లు నివాస స్థలం ఇవ్వలేని పరిస్థితిలో భారతదేశం ఉంది. 40 కోట్ల మందికి ఇళ్ల స్థలం లేదు. మరోపక్క పేద ప్రజలు గ్యాస్ కొనలేని పరిస్థితుల్లోకి చేరుతున్నారు. ప్రతినెలా గ్యాస్ బండ రేట్లు పెంచడం ఆశ్చర్యం. దాంతో మనం కేస్ స్టడీగా గుంటూరు జిల్లాను తీసుకుంటే ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 14 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల ప్రజలపై 8.25 కోట్లు భారం పెరుగుతుంది. కాగా జిల్లాలో ప్రతిరోజు 20 వేల గ్యాస్ కనెక్షన్లు వినియోగం జరుగుతుంది. అంటే ప్రతిరోజు 10 లక్షల భారం పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో వంట గ్యాస్ వినియోగదారుల యొక్క వ్యధలు కూడా పెరుగుతున్నాయి. మరోప్రక్క ఉపాధి హామీ పథకాల్లో పనిచేస్తున్న వారికి రోజుకు 300 లోపు కూలి ఇస్తున్నారు. అంటే కనీసం తిండికి బట్టకి కరువై పిల్లల్ని చదివించుకోలేక నివాసాలు లేక ఎండకి ఎండిపోతూ వానకి తడిసిపోతున్న వారి సంఖ్య దేశంలో 50% పైగా పెరుగుతుంది. ఈ దశలో ఒకపక్క భోగభాగ్యాలతో విరాజిల్లే ప్రజలు, మరో పక్క పేదలకు ఊబిలో ఊపిరి ఆడని ప్రజలు కులవర్గ వైరుధ్య భారతంగా మన భారతదేశం విలవిలలాడుతుంది. ఈ దశలో బి.జె.పి.కి ప్రత్యామ్నాయంగా ఉన్న ఆయా రాష్ట్రాల పార్టీలు గానీ పేద ప్రజలకు భూమి పంపకం విషయంలోనూ, కుటీర పరిశ్రమల రూపకల్పనలో ఉపాధి భద్రత కల్పించే విషయంలోనూ, ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి, ప్రతి యువకులకు ఉద్యోగ భద్రత కల్పించే విషయంలోనూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క రాజ్యాంగ స్ఫూర్తితో పీడిస్తున్నాయి. మూర్ఖత్వం పెరుగుతుంది. మతోన్మాదం విజృంభిస్తుంది. రాహుల్‌గాంధీ భారతదేశ ప్రజాస్వామ్యంపై వేటుపడుతుంది అని యూనివర్సిటీ ఆఫ్ కేం బ్రిడ్జిలో ఉపన్యసిస్తున్నాడు. దళితులు, మైనార్టీలు వేటాడబడుతున్నారని చెబుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎజెండాలో దళిత ఉద్ధరణ, పునరుజ్జీవనం కోసం ప్రత్యేకమైన ప్రకటన ఏమి చేయలేకపోయింది. కాంగ్రెస్ అస్పృశ్యత నివారణ పట్ల ఇప్పటికైనా ఎజెండాను ప్రకటించకపోవడం వల్లే వారు బి.జె.పి.కి సవాల్ విసరలేకపోతున్నారు. మరో ప్రక్క అణచివేత జరుగుతుంది. స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. గంజాయి, మత్తుమందులు విజృంభిస్తున్నాయి. రాజకీయ పార్టీల ప్రత్యక్ష దాడులు, అంతర్గత దాడులు పెరుగుతున్నాయి. హింస మరింతగా విజృంభిస్తుంది. ప్రత్యర్థుల్ని నడిరోడ్డు మీదే వేట కొడవళ్లతో చంపుతున్నారు. రాజ్యాంగం మీద రాజకీయ నాయకులకు గౌరవం ఎప్పుడు పోయిందో ప్రజలకు భయం అప్పుడే పోయింది. కార్పోరేట్ విద్యతో పిల్లల మెడలపై వత్తిడి పెరుగుతుంది. పిల్లల గొంతు పిసుకుతుంది. విద్యా వ్యాపారీకృతమైంది. విద్యలో జ్ఞానం, విద్యలో నాగరికత, విద్యలో నైతికత తగ్గింది. విద్య అనే మహోన్నత సోపానం కూలిపోతుంది. ప్రపంచ మానవుడిని గురించి కులం ఊబిలోకి దించుతున్నారు. అమెరికన్లలో కూడా కుల వివక్షను అగ్రకులాల వారు విస్తరింపజేశారు.కులాంతర వివాహాలు చేసుకున్న వారిని క్యాస్ట్ భావన వల్ల చంపుతున్నారు. మానసిక వ్యాధులు పెరుగుతున్నాయి. సమాజంలో సామాజికత తగ్గుతుంది. వైయక్తిక జీవన సంక్షోభం విజృంభిస్తుంది. ఈ దశలో ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, సామ్యవాదులు, యువత, స్త్రీలు రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, పెరియర్ రామస్వామి నాయకర్ ఆలోచనలతో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవానికి పూనుకోవాలి. మెజార్టీ ప్రజలు పాలించినప్పుడే సమ సమాజం ఆవిర్భవిస్తుంది. బహుజన రాజ్యాధికారం కోసం సన్నద్ధమవుదాం.



డాక్టర్. కత్తి పద్మారావు
దళిత ఉద్యమ నేత
9849741695

# మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహావ్యక్తి

కాలంతో నడిచేవారు కొందరుంటే కాలాన్ని నడిపించేవారు చాలా అరుదుగా వుంటారు. అటువంటి అరుదైన మహెూన్నత వ్యక్తి కారల్ మార్క్స్. ఇరవయ్యో శతాబ్దిని ఆయన ప్రభావిం చేసినంతగా ఇంకెవరూ ప్రభావితం చేయలేద నడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఆయన మరణించి 140 ఏళ్ళు గడిచినా ఇంకా ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది ప్రజలు పయనిస్తూనే వున్నారు. అప్పటి వరకు వెనుకబడిన ఐరోపా ఖండంలో ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్త సమాజ నిర్మాణానికి బాటలువేశాయి. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారుడితోపాటు కార్మికవర్గం పుట్టుకొచ్చింది. భూస్వామ్య యుగంలోని అర్థబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న ఆధునిక మానవుడికి "లాభం" రూపంలో కొత్తరకం దోపిడీకి తెరలేచింది. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం పిడికిలెత్తి పోరాడింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడా వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి. 1818 మే 5న జర్మనీ లోని "ట్రయర్" నగరంలో కారల్‌మార్క్స్ జన్మించాడు. 17 ఏళ్ళ వయసులో స్కూలు చదువు ముగించిన మార్క్స్ గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్ధి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్ భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞ చూపాడు." వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స్ "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించేవాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆ విధంగానే తన జీవిత సర్వస్వాన్ని పీడిత పజల విముక్తి కోసం అంకితం చేశాడు. ఆనాటి యూరప్ ఖండం లోని విప్లవ భావాలను వంటబట్టించుకొని జర్మన్ తత్వవేత్త హెగెల్ శిష్యుడిగా మారాడు. రాబర్డ్ ఓవెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టు భావాలతో ముందడుగు వేశాడు. 1842లో ఎంగెల్సుతో పరిచయం ఏర్పడింది. 1843లో తను ప్రేమించిన జెన్నీ వెస్ట్‌ఫాలెన్‌ను వివాహమాడాడు. కార్మిక వర్గం కోసం నూతన పత్రికను నెలకొల్పేందుకు ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరారు. ఫ్రాన్స్ విప్లవం కార్మిక వర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే స్వేచ్ఛను మాత్రం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంథం ద్వారా నూతన సిద్ధాంతమైన "గతితార్కిక భౌతికవాద" సూత్రాలను ప్రతిపాదించాడు. ప్రవాసుల లీగుతో ప్రారంభించి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం వరకు అనేక కార్మికవర్గ సంఘటిత సంస్థలను నిర్మించే దానిలో మార్క్స్ ప్రధాన పాత్ర నిర్వహించాడు. ఆయా కాలాల్లో నిర్మించబడిన పోరాటాలన్నింటికీ మార్క్స్ మార్గదర్శిగా నిలిచాడు. చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ అంతిమంగా "ప్రపంచ కార్మికులారా ఏకం కండు, పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప" అనే పిలుపుతో ముగించిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. కార్మిక వర్గానికి వెలుగుబాట చూపింది. యూరప్‌లో జరిగిన అన్ని విప్లవాల్లో పాల్గొనడం ద్వారా వచ్చిన అనుభవం నుండి మార్క్స్, కార్మిక వర్గానికి బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరగాలని పిలుపునిచ్చాడు.జర్మనీలో పుట్టినా యూరప్ లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై చివరకు 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడిపాడు. చివరికి 1883 మార్చి 14న శాశ్వతంగా అక్కడే కన్నుమూశాడు. ఆయన సమాధి దగ్గర ఎంగెల్స్ చేసిన ప్రసంగం ఇలా వుంది. "మార్క్స్ తన కాలంలో అందరి కంటె ఎక్కువగా ద్వేషించబడిన, నిందించబడిన వ్యక్తి. ప్రభుత్వాలు నియంతృత్వం, ప్రజాస్వామికం ఏ పేర్లతో వున్నా తమ భూభాగాల నుండి ఆయన్ని బహిష్కరించాయి. బూర్జువాలు, మితవాదులు, అతివాదులు ఆయన మీద నిందలు గుప్పించడానికి పోటీపడ్డారు.

## ఉమా చిట్స్ కేసు వేగవంతం చేయాలి: రాష్ట్ర హోం శాఖామాత్యులు తానేటి వనిత



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి : ఉమా చిట్ ఫండ్ కేసును వేగవంతం చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. ఈ మేరకు సచివాలయంలోని తన ఛాంబర్లో బుధవారం సమీక్ష నిర్వహించారు. హోం మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, ప్రిన్సిపల్ హోం సెక్రటరీ హరీష్ కుమార్ గుప్తా, నగర కమిషనర్ క్రాంతి రాణా టాటా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గద్దం రవి కిషోర్ పాల్గొన్నారు. 2012 నుంచి కేసు పెండింగ్ లో ఉందని.. ప్రతి ఒక్క బాధితుడికి న్యాయం జరిగే విధంగా చొరవ చూపాలని ఈ సందర్భంగా మల్లాది విష్ణు కోరారు. బాధితులందరినీ ఆదుకుంటామని.. ఈనెల 17 నుంచి కేసుకు సంబంధించిన విచారణ మొదలవుతుందని మంత్రి తానేటి వనిత తెలియజేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ కుటుంబాలకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఉమా చిట్స్ ఆస్తులు అమ్మకానికి పెట్టి బాధిత కుటుంబాలను ఆదుకునే దిశగా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ 9న మరోసారి భేటీ కావాలని నిర్ణయించినట్లు మంత్రి తెలియజేశారు.

## కాన్సిరాం జయంతి వేడుకలు



కాకినాడ జిల్లా కిర్లంపూడి: ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కాన్సిరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల రాజబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యానందం వల్లూరి, రాష్ట్ర ట్రెజరర్ చిలికోటి చిట్టిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్సన్ డొక్కా, రాష్ట్ర ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ కొల్లి నాగార్జున పాల్గొన్నారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఐపిసి అధికార ప్రతినిధి గోరింత అప్పలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొంతమంది నాయకులు గండేపల్లి మండల అధ్యక్షులు శ్రీమంతుల భాస్కర్ బొడ్డపాటి సత్తిబాబు, సలగళ్ల చిన్న అప్పారావు, సలగాల ఆంజనేయులు, సలగల వీరబాబు, చెప్పుల సత్తిబాబు, సలగల భద్రం,, చెప్పు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంతు చిక్కని రోగంతో బాధపడుతున్న బాలుడు వైద్యానికి పలు సంఘాలు ఆర్థిక సాయం




గోకవరం ప్రజా పాలన మార్చ్ 15: మండల కేంద్రమైన గోకవరం అరవపేటలో ఉన్న క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో పొట్నూరి సతీష్ దంపతులు రెండున్నర (సంవత్సరాలు) అక్షయ్ రామ్ అంతు చిక్కని రోగం బోన్ మేర్ ఆపరేషన్ నిమిత్తం సుమారు 30 లక్షల ఖర్చు తమిళనాడు చెన్నై వేలూరు హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న అక్షయ్ రామ్ కోసం కుటుంబ సభ్యులకు క్రీస్తు సంఘం వారు 6500 వందలు ఆర్థిక సాయం. అక్షయ్ రామ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అక్షయ్ రామ్ వైద్యం కోసం చిరు వ్యాపారులు గొల్లపల్లి సత్యనారాయణ ఎస్ క్ రబ్బాని 10 వెలు ఆర్థిక సాయం మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పిల్లి రాజుబాబు , సంఘ సభ్యులు మందపాటి నాగేంద్రుడు చిక్కాల చంటి సరాకుల రాజేష్ మాగాపు కన్నా మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రెసిడెంట్స్ పోస్ట్ కు 18-03-2023న ఇంటర్వ్యూ

మచిలీపట్నం : ప్రజాపాలన మార్చి 15: మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి ఈ నెల 18-03-2023 న ఉదయం 10.00 గంటలు నుండి సాయంత్రం 04.00 గంటలు వరుకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. విజయ కుమారి గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ఛాంబర్ నందు జరుగును. జనరల్ మెడిసిన్ – 3, జనరల్ సర్జరీ – 3, అనాటమీ – 5, ఫిజియోలాజి – 3, బయో – కెమిస్ట్రీ – 4, ఫార్మకాలజీ – 4, మైక్రో బయాలజీ – 4, పాథాలజీ –5, ఫోరెన్సిక్ మెడిసిన్ – 3, కమ్యూనిటీ మెడిసిన్ – 4, పిడియాట్రిక్స్ – 1, రెస్పిరేటరి మెడిసిన్ 1, ఈ.ఎస్.టి. – 1, ఆప్తమాలాజి – 1, ఆనస్థిషియా – 1, రేడియాలజీ – 2, ఎమర్జెన్సీ మెడిసిన్ – 6, లకు ఇంటర్వ్యూ లు జరుగుతాయి అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 10 తరగతి సర్టిఫికేట్, ఎం.బి.బి.ఎస్, పి.జి., డిగ్రీ ధ్రువ పత్రాలు, పి.జి. మార్కులు లిస్టు, సోషల్ స్టేటస్ ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, 4 నుండి 10 వ తరగతి వరుకు ధ్రువపత్రాలు తీసుకుని రావాలని సూచించారు.

## సహస్ర చండీ యాగానికి విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ఆహ్వానం

**పోలీసు కమిషనర్ చేతులు మీదుగా సహస్ర చండీ యాగం బ్రోచరు ఆవిష్కరణ**



విజయవాడ, ప్రజాపాలన, ప్రతినిధి : శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రిక(బ్రోచరు)ను విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా తాతా కి అందించారు. ఏప్రిల్ 27 నుండి మే 3 వ,తేదీ వరకు జరిగే ఈ మహోత్తర యాగంలో కుటుంభ సమేతంగా పాల్గొనాలని శక్తి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు సి పి కి ఆహ్వానం పలికారు. అలాగే అమ్మవారి జ్ఞాపికను సి పి కి బహుకరించారు. సి పి చేతులు మీదుగా ఈ చండీ యాగం బ్రోచరుని ఆవిష్కరించారు. ఆయనతోపాటు నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ, కరుమారి అమ్మన్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్,పాల్గొన్నారు. అలాగే ఎస్ బి ఏ సి పి.వి వి వి ఎన్ ప్రసాద్, విజయవాడ క్రైం ఏ డి సి పి శ్రీమతి వెంకటరత్నం, విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి ఆర్ రామచంద్రరావు, లను ఆహ్వానించారు. వారిని శాలువాలతో సత్కరించారు. అమ్మవారి జ్ఞాపికలను బహుకరించారు. క్రైం (సి సి ఎస్)సి ఐ చలపతిరావు, వన్ టౌన్ సి ఐ రావి సురేష్ రెడ్డి, ఎస్ ఐ, మహిళా ఎస్ ఐ లకు సహస్ర చండీ యాగం బ్రోచరుని అందించారు. వీరందరిని వారి వారి పోలీసు స్టేషన్ లలో కలిశారు. అదేవిధంగా జాతీయ స్వాతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం ప్రధాన కార్యదర్శి రాంపిళ్ల జయ ప్రకాష్ క్కూడా ఆయన నివాసంలో ఈ బ్రోచరుని అందించారు. ఆయనకు అమ్మవారి జ్ఞాపికను శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు చేతులు మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు తో పాటుగా నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ ,జ్ఞానేశ్వర్, ఆంధ్ర పత్రిక సీనియర్ విలేకరి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు,ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఘనంగా మాన్యశ్రీ కాన్సీరామ్ 89వ జయంతి మహోత్సవ వేడుకలు



అమలాపురం మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి.:డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో వద్ద బుదవారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ 89వ జయంతి మహోత్సవాన్ని బుదవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముందుగా జిల్లా అధ్యక్షులు సత్యా చింతా కాన్సిరాం గారి చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. జిల్లా ఇన్చార్జ్ కాశి లక్ష్మీ భవాని కేక్ కట్ చేసారు. తదుపరి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాధికార సిద్ధాంతాన్ని మాన్యశ్రీ కాన్శీరాం గారు తన జీవితాన్ని త్యాగం చేసి బహుజనులకు రాజ్యాధికారాన్ని భారతదేశంలో బహుజనులకు అందించిన నిజమైన అంబేద్కర్ వారసుడని, భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బెహన్జి కుమారి మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసి బహుజనులకు రాజ్యాధికార ఫలాలు రుచి చూపించారని ఆయన అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని ఆ దిశగా బహుజనులు పయనించాలని అప్పుడే బహుజనులకు నిజమైన మానవ హక్కుల అందుతాయని ఆయన అన్నారు. ఈ జయంతి సభలో జిల్లా ఇన్చార్జ్ కాంద్రేగుల నరసింహం,జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ వెంకటేశ్వరరావు,ట్రెజరర్ సాకా రాజారావు,కోలా త్రిమూర్తులు,ఈదా మహలక్ష్మీ, తాడి రాంబాబు, ములపర్తి చందు,తాడి రమేష్, వాకపల్లి భీమారావు,బుడితి దయా మహేష్,పెండెం శ్రీనివాస్ జె.ఎస్.డి.రాజు,లెనిన్,సాగర్,నెల్లి బాలు,మోకా శ్రీను, దితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

**ట్రస్ట్ జాయింట్ కేర్ చైర్మన్ డాక్టర్ వెంకట రమణ రోబోటిక్ సర్జన్ డాక్టర్ భార్గవ్ రామ్ కు అభినందనలు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నగరంలోని ట్రస్ట్ హాస్పిటల్లో ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతిష్టాత్మకమైన వైద్య సంస్థల్లో సుశిక్షుతులైన ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ యు. భార్గవ్ రామ్ ట్రస్ట్ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీ సేవలను అందిస్తున్నారు. తమ హాస్పిటల్లోని అత్యాధునిక రోబోటిక్ వైద్య విభాగంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్య నిపుణులను ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల, ప్రముఖ ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో ఇటీవల ఓ మహిళకు రోబోటిక్ సర్జరీ నిర్వహించి, రెండు మోకాళ్ల మార్పిడి చేశారు. రెండు కాళ్లు వంకరపోయి తీవ్రమైన కాళ్ల నొప్పులతో నడవలేని స్థితిలో వున్న 56 ఏళ్ల మహిళకు మోకాళ్ల మార్పిడి చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ట్రస్ట్ హాస్పిటల్ రోబోటిక్ సర్జన్ ను పరిచయం చేసేందుకు బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని ఇంద్రప్రస్థ హోటల్లో జరిగిన ఈ సమావేశంలో ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ మాట్లాడుతూ రోబోటిక్ సర్జన్ ల సహకారంతో ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ప్రముఖ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ యు. భార్గవ్ రామ్ మాట్లాడుతూ, సాధారణ విధానంలో ఈ శస్త్రచికిత్స అత్యంత సంక్లిష్టమైనదిగా ఉండేదని అన్నారు. రోబోటిక్ సాంకేతికత సహాయంతో ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఆటోమేటిక్ విధానంలో సర్జరీ నిర్వహించామని వివరించారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగమేళాలో ఆరుగురు ఎంపిక

**అపజయం విజయానికి తొలిమెట్టు.. ఒమ్మి రఘురామ్**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :అపజయం విజయానికి తొలిమెట్టు అని ఫెయిల్యూర్ అయిన వారి నిరుత్సాహ పడకుండా మళ్ళీ ప్రయత్నించాలని డిగ్రీ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఒమ్మి రఘురామ్ అన్నారు. నిన్న ఈరోజు కాలేజీలో జరిగిన ఐ సి ఐ సి ఐ బ్యాంక్ కు సంబంధించిన జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన ఆరుగురు యువతీ యువకులకు ఈరోజు ఆయన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ప్రిన్సిపాల్ ఇ చంద్రనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. యువత డిగ్రీ సాధించినంతనే ఉద్యోగం రాదని, సర్టిఫికేట్ తో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను కూడా సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని అన్నారు. యువత నిరంతరం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకునే దేశగా ముందుకు వెళ్లాలన్నారు. ఉద్యోగం సంపాదించిన వారు ఉద్యోగ ధర్మం చక్కగా నిర్వర్తిస్తూ మరింత ఉన్నతి సాధించడం కోసం ప్రయత్నించాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి నెల మన కళాశాలలో జాబ్ మేళా జరుగుతుందని యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ పృధ్వీ రాజ్ జగ్గంపేట ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను,మరియు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలపల్లి అప్పారావు అంబేద్కర్ వాది,కిలపర్తి వీరబాబు ముమ్వల ప్రసాద్, రవి కుమార్,తదితరులు

## శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మొక్కులు చెల్లించిన బియ్యపు పవిత్ర రెడ్డి



శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి: శ్రీకాళహస్తి మండలం వేలం పాడు గ్రామానికి చెందిన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి గ్రామానికి విచ్చేసి గ్రామ దేవతకు మొక్కుబడి చెల్లించి అనంతరం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగించారు ఈ కార్యక్రమంలో పెంచల్ రెడ్డి రఘునాయుడు మనోహర్ రెడ్డి అనంత విజయ్ కుమార్ చంద్ర ప్రసాద్ రెడ్డి తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంజు యనమదల 'అవ్యక్తం' వ్యాసాల సంపుటి ఆవిష్కరణ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : యనమదల మంజు రాసిన 'అవ్యక్తం' సమాజ విశ్లేషణా వ్యాసాల సంపుటిని బుధవారం ఉదయం 11 గంటలకు పటమటలో సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ త్రిపురనేని రాజగోపాలరావు(యుఎస్ఏ) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– సమాజంలో మనకు ఎదురయ్యే రకరకాల వ్యక్తిత్వాలను 'అవ్యక్తం' వ్యాసాల్లో కళ్ళకు కట్టినట్టు రచయిత్రి రాశారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరైన నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ– రచయిత్రి తాను ఎదుర్కొంటున్న సమస్యల్ని మాత్రమే కాకుండా మానవ సమూహం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ సమస్యల్ని కూడా ధైర్యంగా అక్షరబద్ధం చేశారన్నారు. ఈ వ్యాసాలు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా వుండటమే కాకుండా వారిలో ధైర్యాన్ని, స్థయిర్యాన్ని నింపుతాయన్నారు. కార్యక్రమంలో పుస్తక రచయిత్రి మంజు యనమదల, డాక్టర్ యలమంచిలి సుమిత్రాచౌదరి, కన్నెగంటి సాంబశివరావు, నవ్యాంధ్ర రచయితల సంఘం కోశాధికారి చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్కే చొరవతో 24 గంటలు గడవక ముందే బోరు ఏర్పాటు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మెల్యే ఆర్కే మంగళగిరి రత్నాల చెరువు ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనకు వెళ్ళినప్పుడు స్థానిక మహిళలు వాడుకోవటానికి నీళ్ల ఇబ్బందిగా వుందని రెండు చోట్ల బోర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆర్కేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే వెంటనే బోర్లు వెయ్యాలని కార్పొరేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే ఆర్కే సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు ఈరోజు ఉదయం బోర్లు వెయ్యడం ప్రారంభించి మధ్యాహ్నానికి పూర్తి చేశారు. స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యను చెప్పుకున్న వెంటనే పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ఆర్కేకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## నిశ్చయ మిత్ర పథకం ద్వారా పోషక ఆహారం కిట్లు పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన నిక్షయ మిత్ర పథకం ద్వారా రెండవ విడత పౌష్టిక ఆహార కిట్లను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో ప్రారంభించారు. 700 రూపాయలు విలువ చేసే కిట్లలో రెండు కిలోల బియ్యం, కందిపప్పు కేజీ, వేరుశనగపప్పు, గోధుమపిండి, నూనె, బెల్లం రాగి పిండి మరియు పెసలు ఉన్నాయి. పౌష్టికాహార కిట్లను పొందిన వారు సక్రమంగా పౌష్టికాహారిని వినియోగించవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. రెండో విడత కార్యక్రమంలో సుమారు 600 మంది టీవీ పేషెంట్లకు కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి అధికారి డాక్టర్ పద్మావతి, కోఆర్డినేటర్ రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## సక్రమంగా ఎలక్షన్ విధులు నిర్వహించాలి: ఈఆర్ఓ



పొన్నూరు మార్చ్14( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు అర్బన్ బిఎల్ ఓ లు, సూపర్వైజర్లు విధిగా ఎన్నికల విధులు నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వై హరహరనాథ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బిఎల్ ఓ, సూపర్వైజర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్ రాధ అధ్యక్షత వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఓటరు కార్డుకు ఆధార్ లేదా ప్రకటించిన ఆధారాలను అనుసంధానం చేయాలని సూచించారు. ఓటర్ లిస్టులో పెండింగ్ ఫోటోలు, పి ఎస్ సి, డి ఎస్ సి లను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలో వెనుకబడిన బిఎల్ ఓలు నూరు శాతం ఎన్నికల విధులు నిర్వహించే విధంగా కృషి చేయాలని కోరారు.సూపర్వైజర్లు చేయవలసిన విధివిధానాలను సమావేశంలో వివరించారు కార్యక్రమంలో పొన్నూరు ఎలక్షన్ అధికారి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ



శ్రీకాలహస్తి ప్రజాపాలన న్యూస్ :అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో అమరావతిలో నీ, మంత్రులు శ్రీ.పినేపి.విశ్వరూప్ గారిని, శ్రీ మేరుగ నాగార్జున గారిని, శ్రీమతి రోజా గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా లతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దళిత బహుజనుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని స్టార్ కృష్ణ కోరారు. ముఖ్యంగా ఏ పి ఎస్ ఆర్ టి సి ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ విశ్వరూప్ సహకారం మరువలేనిదని తెలియజేశారు.అనంతరం ఎస్సీ కమిషన్ చైర్మన్ గారి ఆఫీసులో విక్టర్ ప్రసాద్ గారిని కలిసి సత్కరించి , దళితుల సమస్యల పరిష్కారం పట్ల చైర్మన్ గారి కృషికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.సెనేట్ మెంబర్ మల్లారపు.మధు, కె.వెంకటేష్, హరి నాయక్,మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు



నందిగామ మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధిబహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు,బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యవర్ కాన్షీరాం 89వ, జయంతి వేడుకలు స్థానిక గాంధీ సెంటర్ లో నియోజకవర్గ అ ధ్యక్షులు దున్న కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు పాల్గొని కా న్షిరాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పిం చారు అనంతరం ఆయనమాట్లాడుతూభారతదేశసామాజిక వ్యవస్థలో అక్షరానికి,సంపదకు,అధికారానికి దూరంగా నెట్టివేయబడ్డ ఎస్సీ ఎస్టీ బిసి మత మైనా రిటీ వర్గాలను ఏకం చేయడానికి, బహుజన మహనీ యుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువచేయడాని కి,వ్య క్తిగత జీవితాన్ని త్యాగంచేసి,కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టి,ఉద్యోగు లను,మేధావులను,విద్యార్థులను,ప్రజలందరిని ఏకం చేసి,దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించి,పేదలకు పాలన ప గ్గాలు అందించిన మహోన్నత బహుజన నాయకుడు కాన్షిరాం అనీ,అయన ఆశించిన కుల రహిత, వర్గ ర హిత సమసమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్క బి. ఎస్. పి కార్యకర్త కృషి చేయాలనీ, అదే మనం ఆ యనకు ఇచ్చే ఘన నివాళి అనీ తెలిపారు.ఈ కార్య క్రమం లో నియోజకవర్గం నాయకులు చరణ్,చందరా వు తదితరులు పాల్గొన్నారు.

## మాతారమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో అమలాపురం తూర్పులంకలో నూతన కమిటీ ఏర్పాటు




అల్లవరం మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం బుధవారం తూర్పులంక గ్రామంలో మాతారమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేసారు.ఈ సంఘానికి ప్రెసిడెంట్ గా కుంచే నాగమణి, వైస్ ప్రెసిడెంట్ గా మాకే దుర్గాభవాని, సెక్రటరీగా దారా దివ్య, జాయింట్ ట్రెజరర్ లుగా కాశి లక్ష్మీదుర్గ, గూటం దుర్గ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పొలమూరి గిరిజ, దారా దుర్గా భవాని, గోగి మంగ, కుంచే మౌనిక, జల్లి మంగాదేవి లు ఎన్నికైయ్యారు.వీరందరి చేత పుణ్యమంతుల రజని ప్రమాణ స్వీకారం చేయించారు.రజినీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాత రమాబాయి అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవటమే ఈ సంఘం యొక్క విధి విధానాలని ఆమె తెలిపారు.అలాగే మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం అనాతవరం, చిరగట్లపల్లి, చల్లపల్లి, కామరాజు పేట ,సరిపల్లి శాఖల సభ్యులు జంగా తనూజ, బీర నాగదుర్గ, రొక్కాల ప్రశాంతి, విప్పర్తి లక్ష్మీ సరస్వతి, ముత్తాబత్తుల సరిత, గోడ ప్రభావతి, కందికట్ల సుభాషిణీ, గెడ్డం బేబి, విప్పర్తి శ్రీలత , బిరుదుగంటి దుర్గ, నేతల దుర్గాభవాని, రొక్కాల అనంత లక్ష్మి, రొక్కాల లక్ష్మి, రొక్కాల మంగ , తాళ్ళ లలిత , శ్రీమతి సుబ్బలక్ష్మి మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా అల్లవరం యంపిపి యిళ్ళ శేషారావు, అతిథులుగా తూర్పులంక సర్పంచ్ కడలి గంగాజలం, యంపిటీసిసభ్యులు కుంచే చినసత్యనారాయణ,ఉపసర్పంచ్ కాశి కరుణాకర రావు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలి:జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు



అమలాపురం మార్చి14 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్ట మైన ఏర్పాట్లు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా నిర్వహించాలని జిల్లా రెవె న్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో 374 ఉన్నత పాఠశాలలో చెందిన 10వ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల నిర్వహణ కొరకు 111 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వీటిలో 60 బి క్లాసు 51 సి క్లాసు పరీక్షా కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 20,967 మంది విద్యా ర్థినీ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ మూడో తేదీ నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకు పరీక్షలు ఉదయం 9:30 నుండి 12:45 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. ఆర్టీసీ వారు దూర ప్రాంత విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ఆయా రూట్లలో బస్ సర్వీసులు నడపాలని ఆదేశించారు. పోలీస్ శాఖ వారు ప్రశ్నాపత్రాల భద్రత ప్రశ్నాపత్రాలు జవాబు పత్రాలు రవాణాలో స్క్వాడ్లను నియమించి బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలింపు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల ను క్లోజ్డ్ వాహనంలో పోస్టల్ సూపరిం టెండెంట్ వారి కస్టడీకి తరలించే ఏర్పాట్లలో విద్యాశాఖ అధికారు లకు సహకరించాలని కోరారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ మరియు జిరాక్స్ కేంద్రాలను పరీక్షా సమయా నికి ఒక గంట ముందుగా మూసి వేయించాలని సూచించారు. ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్లు విద్యా రెవెన్యూ పోలీస్ అధికారులతో నియమిం చాలన్నారు పరీక్షా కేంద్రాలలో చరవాణిలు మరియు ఎటువంటి ఎలక్ట్రానిక్ ఉపకారణాలు అనుమ తించరాదని పరీక్ష సమయానికి అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని పరీక్షా సమయమైన తొమ్మిదిన్నర గంటలకు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. ప్రశ్నాప త్రాలు జవాబు పత్రాలు రవాణా కై 10 రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాసిల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించా లని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి, డీఎస్పీ వై మాధవరెడ్డి డిటి ఓ అశోక్ ప్రతాపరావు, డిఎంహెచ్వో ఎం దుర్గారావు దొర, డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ గండిపోచమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమరదేవం లోగోదావరి నదీ తీరంలో వేంచేసిఉన్న మాతృశ్రీ గండిపోచమ్మ అమ్మవారి హుండీ లెక్కించడం జరిగింది,డిసెంబర్ 15 / 2022,నుండి మార్చి 15 /2023 వరకు అమ్మవారి హుండీ ఆదాయం లెక్కించారు మూడు నెలలకు గాను 379762 (మూడులక్షల డబ్బై తొమ్మిది వేల ఏడువందల అరవై రెండు రూపాయలు)ఆదాయం వచ్చింది,ఈసందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మీసాల నాగరాజు మాట్లాడుతూ 22/03/ 2023 నుండి 26/03/2023 వరకు ఉగాది మహోత్సవాలు ఘనంగా జరుగుతాయి భక్తులు భారీగా పాల్గొని అమ్మవారి కృపకుపాత్రులు కావాలని తెలిపారు, అదేవిధంగా దేవస్థానం చైర్మన్ గంధం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది రోజున కుమరదేవం పురవీధుల్లో అమ్మవారి గటం తో తీన్మార్ డప్పులు,కాళికానృత్యాలు, బాణసంచా కాల్పులతో ఊరేగింపుగా గుడి దగ్గరకు వస్తారుఅని తెలిపారు, ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్,ఈ.ఓ,నాగరాజు, చైర్మన్ శ్రీనివాస్, గుమస్తా శ్రీనివాస్, దేవస్థానం మెంబర్లు అడబాల దేవి,గోరిజాల వరలక్ష్మి, మారిశెట్టి వెంకటలక్ష్మి, గద్దే బాలక్రిష్ణ, తాళ్ళపూడి నుండి సాయి భక్త సమాజం,గూటాల భక్తసమాజం,మరియూ భక్తులు పాల్గొన్నారు.

## హిమాన్షి పుట్టినరోజు వేడుకలు




రేణిగుంట ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం రోజు యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో సరస్వతి కండ్రిగ కు చెందిన బి. నాగేంద్రబాబు, స్వప్న కుమార్తె అయిన హిమాన్షి పుట్టినరోజు పండుగ సందర్భంగా రేణిగుంట అక్షయ క్షేత్రంలోని అనాధలకు మరియు వికలాంగులకు 60 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం యువ నేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్, యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ గారు మాట్లాడుతూ ఇలాంటి వారి కోసం ఎందరో దాతలు ఆహ్వానించగలమని, దాతల కోసం ఎదురుచూస్తున్నామని భవిష్యత్తులో ఎవరైనా ఉంటే మాకు తెలియపరచగలరని, ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగేంద్రబాబు, స్వప్న కుమార్తెకు హిమాంషకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె నిండు నూరేళ్లు ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటూ ఈ కార్యక్రమం సాగింది.

## రోడ్ల విస్తరణ పనులు నిష్పక్షపాతంగా జరపండి: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ మార్చ్ 15 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో గత నాలుగు నెలలుగా సీఎం రోడ్డు ప్రస్తుతం గాం ధీ సెంటర్ నుంచి చందాపురం బైపాస్ వరకు గాంధీ సెంటర్ నుంచి రామన్నపేట రోడ్డు బైపాస్ వరకు గల రోడ్లు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నా యిరోడ్ల విస్తరణలో భాగంగా గాంధీ సెంటర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పైలాన్ వద్ద రోడ్ల విస్తరణకు మెట్లు గార్డె న్ అడ్డంగా ఉండటం తో ఎమ్మెల్సీ మొండితోక అరు ణ్ కుమార్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారురాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్న అరుణ్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్లు విస్తరణ నిష్పక్షపాతం గా జరపండి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉన్న గార్డెన్ మెట్లు అడ్డుగా ఉన్నా అవి కూడా తొలగించేసేయండి అని అధికారులకు ఎమ్మెల్సీ తెలిపారుఅధికారులు మెట్లను గార్డెన్ తొలగించి రోడ్లు విస్తరణ చేపట్టారు

## కబ్జాలకు కాదేది అనర్హం.. స్మశాన వాటిక స్థలం



నందిగామ మార్చ్ 15 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలో అంబారుపేట గ్రామంలో దళితులకు కేటా యించినటువంటి స్మశాన వాటిక 1.70 సేంట్లు అక్ర మణకు గురైనదని రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబారుపేట గ్రామంలో ఆక్రమణలో ఉన్న స్మశాన వాటికనే ప్రభుత్వం విడగొట్టి దళితులకు స్మశానాన్ని కేటాయించాలని.వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా కళ్యాణ్, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోకౌలు రైతు ల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు,కటారపు గోపాల్,స య్యద్ ఖాసిం,గోపినాయక్,కందుల రాజేష్, ప్రకాష్ రావు,సుబ్బారావు, వెంకటేశ్వర్లు,జార్జ్ బుష్,నాయ కు లు తదితరులు పాల్గొన్నారు.

## నోషిత కృష్ణ పుట్టినరోజు వేడుకలు




చౌడేపల్లి ప్రజాపాలన ప్రతినిధి మండలం చిట్రేడ్డి పల్లె అంగనవాడి కేంద్రం నందు పిల్లలకు నోషిత కృష్ణ అంగనవాడి కార్యకర్త నాగరత్నమ్మ ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు నోషిత కృష్ణతల్లి తేజస్విని అంగన్వాడి కేంద్రం నందు వేసవి కాలము కావడంతోఫ్యాన్ బహుమతిగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంతి మేనేజర్ బ్యాంకు రెడ్డప్ప రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు పిల్లలకు పుట్టినరోజు జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరపతి శ్రీనివాసులు డీలర్ రాధా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డి ఓ రవీందర్రావు



నందిగామ మార్చ్ 15 ప్రజాపాలన ప్రతినిధి బుధ వా రం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప రీక్షలు మొదలయ్యాయి అదే క్రమంలో నందిగామ ప్రాంతం లో అనేక కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చే శారు ఈ పరీక్షా కేంద్రాలను స్థానిక ఆర్డిఓ ర వీందర్రా వు తనిఖీ నిమిత్తం పలు కళాశాలను సంద ర్శించారు అలా వెళ్లిన కళాశాలలో పట్టణంలోని చై తన్య కళా శాల కీసర బిజెటి కళాశాలను ఆయన సం దర్శించా రు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల సమయంలో కావలసినటువంటి సౌకర్యాలైన త్రాగు నీరు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైతే వి ద్యార్థు లు కావలసినటువంటి వసతులు తదితర వి షయాలపై ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ల తో చర్చిం చారు పరిశీలించారు విద్యార్థులకు మాస్క్, మెడి సి న్ అందించవలసినదిగా కాలేజీ వారికి తెలి యజేశా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అమరనేని రమే ష్ బాబు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బడా సినిమాలు.. ఉగాది అప్డేట్స్ పక్కా!




టాలీవుడ్ లో ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ ప్రాజెక్ట్స్ తో భారీ సినిమాలు తెరకెక్కుతూ ఉన్న సంగతి తెలిసిందే. ఇక ఆయా సినిమాల నుంచి అప్డేట్స్ కోసం స్టార్ హీరోల అభిమానులు కూడా ఎదురుచూస్తున్నారు. పెద్ద హీరోల చిత్రాలు అంటే కచ్చితంగా ప్రతి ఫెస్టివల్ కి ఏదో ఒక అప్డేట్ ఉండాలాని ఫ్యాన్స్ కోరుకుంటూ ఉంటారు. అలాగే ఈ ఉగాదికి టాలీవుడ్ సినీ ప్రేమికులు కొత్త సినిమాల అప్డేట్స్ కోసం చూస్తున్నారు.అందులో ముఖ్యంగా సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమా అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ టైటిల్ ని ఆ రోజు ఎనౌన్స్ చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ మార్చి 22న కీలక అప్డేట్ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అలాగే అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలయ్య హీరోగా నటిస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది.బాలకృష్ణ 108వ చిత్రంగా ఈ మూవీ ఉండబోతుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి కూడా ఏదో ఒక అప్డేట్ రావాలని నందమూరి అభిమానులు ఆశిస్తున్నారు. దీంతో పాటు వచ్చే నెలలో అక్కినేని యువ హీరో అఖిల్ ఏజెంట్ మూవీ రిలీజ్ కాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి ఇప్పటి ఒక సాంగ్ టీజర్ వచ్చాయి. దీనిపై ఉగాదికి కచ్చితంగా అప్డేట్ ఉండే అవకాశం ఉందనే మాట వినిపిస్తుంది. దీంతో పాటు శాకుంతలం సినిమా మార్చి 14న రిలీజ్ కాబోతున్న సందర్భంగా ఆ మూవీ నుంచి ఉగాది అప్డేట్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభాస్ ఆదిపురుష్ సలార్ రామ్ చరణ్ ఆర్.సీ 15 సినిమాలకి సంబందించిన అప్డేట్స్ ని కూడా ఆడియన్స్ కోరుకుంటున్నారు. మరి దర్శక నిర్మాతలు ఉగాది సందర్భంగా ఏ సినిమాలకి సంబందించిన అప్డేట్స్ ని సినీ అభిమానుల కోసం అందిస్తారు అనేది చూడాలి.

## నా కల నిజమైంది: సమంత




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శాకుంతలం. ఈ చిత్రం లో సమంత టైటిల్ రోల్ ను పోషిస్తుంది. ఈ చిత్రం ను ఏప్రిల్ 14 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మించిన ఈ చిత్రం లో దేవ్ మోహన్, మోహన్ బాబు, అనన్య నాగళ్ళ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో చిత్ర యూనిట్ ప్రమోషన్స ను వేగవంతం చేయడం జరిగింది. చిత్రం విజయం కోసం నేడు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు మేకర్స్. సినిమా పై ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్న సమంత మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 14 న శాకుంతలం రిలీజ్ అవుతుంది. నాలో ఉన్న చిన్నపిల్ల సంతోషం తో కేకలు వేస్తోంది. నా జీవితాంతం డిస్నీ సినిమాలను ఇష్ట పడ్డాను, అలా చివరకు ఆలాంటి దానిలో భాగం అయ్యాను. కల నిజమైంది అని అన్నారు. సమంత చేసిన ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు.

## 50 రోజులు పూర్తి చేసుకున్న షారుఖ్ "పఠాన్"




బాలీవుడ్ బాద్షా, కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన స్పై యాక్షన్ ఎంటర్టైనర్ పఠాన్. ఈ చిత్రం 50 రోజులు పూర్తి చేసుకొని బాక్సాఫీస్ వద్ద ఇంకా మంచి వసూళ్లను రాబడుతోంది. దాదాపు 20 దేశాల్లో ఈ చిత్రం థియేటర్ల లో ప్రదర్శింపబడుతోంది. ఇండియా పలు రికార్డ్ లను క్రియేట్ చేసిన ఈ చిత్రం, బాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డ్ ను నెలకొల్పి సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. ఈ చిత్రం ఇప్పటి వరకూ 521 కోట్ల రూపాయలకు పైగా బాలీవుడ్ లో వసూళ్లను రాబట్టింది. బాలీవుడ్ హాట్ బ్యూటీ దీపికా పదుకునే, జాన్ అబ్రహం కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం త్వరలో డిజిటల్ ప్రీమియర్ గా రానుంది.

## కృతిశెట్టి స్పీడ్ తగ్గట్లేదుగా.. ఏకంగా 3 భాషల్లో..



ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియన్ హీరోయిన్స్ ఒక్క భాషకి మాత్రమే పరిమితం కాకుండా అన్ని ఇండస్ట్రీలలో మంచి కథలని ఒడిసిపట్టుకొని సినిమాలు చేస్తూ ఉన్నారు. అలాగే కథలకి పరిధులు లేకపోవడంతో ఇతర భాషలలో కూడా అవి రిలీజ్ అవుతూ ఉండటం వలన అలా అన్ని ప్రాంతాల వారికి చేరువ అవుతున్నారు. ప్రస్తుతం యువ హీరోలు కూడా యూనివర్శల్ కాన్సెప్ట్ లని తీసుకొని మినిమమ్ సౌత్ భాషలలో అయిన రిలీజ్ చేసే ప్రయత్నం చేస్తూ మార్కెట్ పెంచుకుంటున్నారు. ఇది హీరోయిన్స్ కి కూడా భాగా కలిసి వస్తుంది. ఉప్పెన సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కన్నడ భామ కృతి శెట్టి మొదటి మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. వంద కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయింది. ఆ తరువాత రెండు సినిమాలు హిట్ అయ్యాయి. అయితే తరువాత కృతి శెట్టి నటించిన మూడు సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీ కెరియర్ ఇబ్బందులో పడింది అని అందరూ భావించారు. అయితే ప్రస్తుతం ఆమె సినిమాల లైన్ అప్ చూస్తూ ఉంటే అలా కనిపించడం లేదు.చేతిలో నాగ చైతన్య హీరోగా చేస్తున్న కస్టడీ మూవీ ఉంది. ఈ మూవీ రిలీజ్ కి రెడీ అవుతుంది. దీంతో తర్వాత శర్వానంద్ శ్రీరామ్ ఆదిత్య కాంబినేషన్ లో ఒక సినిమా స్టార్ట్ అవుతుంది. ఈ మూవీలో హీరోయిన్ గా కృతి శెట్టి ఖరారు అయ్యింది. ఇక తమిళంలో సూర్య హీరోగా తెరకెక్కబోయే పాన్ ఇండియా మూవీలో కృతిశెట్టి ఇప్పటికే హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. ప్రస్తుతం శివ దర్శకత్వంలో చేస్తున్న సినిమా రిలీజ్ తర్వాత ఆ మూవీ సెట్స్ పైకి వెళ్ళనుంది. దీంతో పాటు మరో ప్రాజెక్ట్ కూడా ఉంది. అలాగే మలయాళంలో ట్వినో థామస్ హీరోగా తెరకెక్కబోయే పాన్ ఇండియా మూవీలో కృతి శెట్టి హీరోయిన్ గా ఖరారు అయ్యింది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ మలయాళంలోకి అడుగుపెడుతుంది. ఇలా రెండు పాన్ ఇండియా సినిమాలు మూడు సౌత్ ద్విభాష చిత్రాలు కృతి శెట్టి ఖాతాలో ఉండటం విశేషం. ఇవి సక్సెస్ అయితే అమ్మడి ఫేట్ కచ్చితంగా మారిపోతుంది.

## డిజాస్టర్ ప్రొడ్యూసర్.. దసరా మీదే ఆశలు!




నేచురల్ స్టార్ నాని హీరోగా దసరా మూవీ మార్చి 30న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సంగతి తెలిసిందే. ఏకంగా 60 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ మూవీని సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఎస్ఎల్వీసీ సినిమాస్ బ్యానర్ లో ఈ మూవీ తెరకెక్కింది. పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవుతున్న ఈ సినిమా భారీ అంచనాలు క్రియేట్ చేసింది. నాని కెరియర్ లో కచ్చితంగా బ్లాక్ బస్టర్ చిత్రంగా ఇది ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే థియాట్రికల్ బిజినెస్ ద్వారానే నిర్మాతకి టేబుల్ ప్రాఫిట్ వచ్చిందనే మాట వినిపిస్తుంది.ఇదిలా ఉంటే ఈ సినిమా నిర్మాతకి ట్రాక్ రికార్డ్ చూసుకుంటే ఇప్పటి వరకు కెరియర్ లో ప్రొడ్యూసర్ గా టాలీవుడ్ లో ఒక్క సక్సెస్ ని కూడా అందుకోలేదు అని చెప్పాలి. ఇప్పటి వరకు తన బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఏకంగా ఐదు సినిమాలు నిర్మించారు. లయన్ సినిమాతో ప్రొడ్యూసర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన ఈ నిర్మాత మొదటి చిత్రానికే భారీ బడ్జెట్ ఖర్చు పెట్టారు. అయితే ఈ మూవీ బాలయ్య కెరియర్ లో డిజాస్టర్ గా నిలిచింది. ఇంటరెస్టింగ్ కాన్సెప్ట్ తోనే తెరకెక్కిన బాలయ్య అభిమానులకి కూడా ఈ మూవీ కనెక్ట్ కాలేదు. తరువాత హను రాఘవపూడి దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా పడిపడి లేచే మనసు అనే సినిమా చేశారు. ఈ మూవీ కూడా డిజాస్టర్ అయ్యింది. దీనికోసం కూడా 30 కోట్ల వరకు నిర్మాత ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. మరల శర్వానంద్ తోనే ఆడాళ్ళు మీకు జోహార్లు అనే సినిమా చేశారు. ఈ మూవీ శర్వా కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. ఇక వేణు ఊడుగుల దర్శకత్వంలో విరాటపర్వం అనే మూవీ కూడా సుధాకర్ చెరుకూరి నిర్మించారు .దీనికి కూడా బడ్జెట్ గట్టిగానే ఖర్చు చేశారు. అయితే థియేటర్స్ లోకి వచ్చిన తర్వాత సినిమా ప్రేక్షకుల అంచనాలని అందుకోలేక పోయిం ది. అలాగే రవితేజ హీరోగా రామా రావు ఆన్ డ్యూటీ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకి గత ఏడాది తీసుకొచ్చారు. అయితే ఈ మూవీ కూడా రవితేజ కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. ఇన్ని ఫ్లాప్ ల తర్వాత ఇప్పుడు దసరా సినిమా తో మరోసారి పాన్ ఇండియా లెవల్ లో తన అదృష్టం పరీక్షించుకుంటు న్నారు. నిర్మాతగా ఆయనకి ఈ మూవీ ఏ మేరకు సక్సెస్ ఇస్తుంది చూడాలి.

## మాస్ ర్యాంపేజ్ తో "దసరా" ట్రైలర్ రెస్పాన్స్.!




ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ దగ్గర మంచి అంచనాలు సెట్ చేసుకొని రిలీజ్ కి రాబోతున్న లేటెస్ట్ సినిమాల్లో నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిచిన సాలిడ్ మాస్ యాక్షన్ చిత్రం "దసరా". నాని కెరీర్ లోనే మోస్ట్ అవైటెడ్ సినిమాగా వస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ నిన్ననే థియేట్రికల్ ట్రైలర్ ని అయితే రిలీజ్ చేశారు.మరి ఈ ట్రైలర్ కి పాన్ ఇండియా లెవెల్లో సాలిడ్ రెస్పాన్స్ అయితే రిజిస్టర్ అవుతుండడం విశేషం. మరి ఈ ట్రైలర్ కి అయితే ఇప్పుడు అన్ని భాషల్లో 12 మిలియన్ కి పైగా వ్యూస్ రాగ 4 లక్షలకి పైగా లైక్స్ అందుకోవడం విశేషం. దీనితో దసరా ర్యాంపేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక 24 గంటల్లో అయితే ఎలా ఉంటుందో చూడాలి. మరి ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమా మార్చ్ 30 న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com